చిత్రప్రబోధము

★


ముద్రణము :
శ్రీ రామకృష్ణ ముద్రణాలయము
శ్రీకాకుళము.
1954

గ్రంథకర్త.
శతావధాని
[illegible]గుంటి వేంకట సూర్యప్రసాదరావు
వత్సవరము — Via శ్రీకాకుళము.

ఓమ్

శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః

చిత్తప్రబోధము



శతావధాని:

మాడుగుల వేంకట సూర్యప్రసాదరావు.

ప్రకటనకర్త:

మంతిని సత్యనారాయణ నాయుడు.

ప్రచురణ:

[redacted]

1954

మొదటికూర్పు : 500 ప్రతులు.

శ్రీ రామకృష్ణా ముద్రణాలయమున ముద్రితము.

వెల 1-0-0


ప్రతులకు :

శతావధాని,

మాడుగుల వేంకట సూర్యప్రసాదరావు,

ధర్మవరము, (Via) శ్రీకాకుళము.

చిత్రప్రబోధము



కృతికర్త.

పండిత, కవిరత్న, ఆశుకవిచక్రవర్తి,

సువర్ణ ఘంటా కంకణ విరాజిత హస్త

మాడుగుల వేంకట

సూర్యప్రసాదరావు. శతావధాని.

ధర్మవరము. Via శ్రీకాకుళము.

కృతిభర్త.

విద్వాన్

మంతిని సత్యనారాయణ

నాయుడు.

కురుపాం.

Via పార్వతీపురము.

స్వర్గస్థయైన నా ద్వితీయ భార్య

జగ్గమ సాధ్వీమణి

స్మృత్యర్థ మర్పింపఁబడిన

స్మారక చిహ్నము

శ్రీమ త్పావకభాతికాంగము ధరిత్రిన్ వీడి స్వర్లోకవీ
థీ మార్గంబున దేవతాసతులఁ బ్రీతింగూడి వర్తించు నీ
ప్రేమన్ మర్వఁగలేక, యీ కృతిని నా విశ్వాసముం జూప నీ
కై ముద్రించి యొసంగినాఁడఁ గయికొమ్మా! జగ్గమాంబా సతీ!

ఉ॥ ఈ కృతిపుష్పరాజము సురేంద్రవనాంతరభాగచందనా
నోకహపుష్పరాజ మటు లూనుము నీ తలయందు సాధ్వి! త
త్ప్రాకట సౌరభోల్లసితభావ మరంద రసాత్మబోధ మీ
లోక మెఱింగి నిత్యసుఖరూఢి నెసంగు; సతీశిరోమణీ!

శా॥ నీకున్ నీ కృతిపుష్పరాజమునకున్ నీ ప్రేమపున్ సూతికిన్
మాకున్ హైమవతీ మనోహరుఁడు శంభ త్ప్రేమచేతస్కుఁడై
ప్రాకట్యస్థిరశాంతి భాసురకళా భాగ్యాయురారోగ్య వి
ద్యాకీర్తుల్ దయసేసి సంతతము దీవ్యల్లీల రక్షించుతన్!

ఇట్లు,
కృతిభర్త
మంతిని సత్యనారాయణ నాయుఁడు.

కురపాం,
తే 16—10—1953 ది

ఆశీస్సు.

సీ॥ సుజనసత్తముఁడు మా సూర్యప్రసాదరా
ట్కవి పెరిమంబుమైఁ గన్నబిడ్డ,
మంతెనివంశ శుంభన్మణి సత్యనా
రాయణ కూర్మియిల్లాలు మిన్న,
సర్వజ్ఞమూర్తి నీశ్వరు విశ్వనాథు స
ద్భక్తిమై ధ్యానించు భక్తురాలు,
యుపనిషద్ధర్మముల్ కృపను బోధించి శ్రో
తల జ్ఞానమోదానఁ దెలచువిదుషి.

మఱియుఁ జిత్తప్రబోధ సమాఖ్యనెసఁగి
శైవమతనిష్ఠ సజ్జనసంగతిఁ గని
ఘనతఁ గాంచిన యీ భవ్యకావ్యకన్య
ధరణి వరలుత మాచంద్రతారకముగ.

విజయనగరము,
ఇ లి జ పీ ఠ.
తే 10—12—1953 ది

ఇట్లు,
విబుధగణ విధేయుఁడు,
వడగ అప్పారావు కవి.

పండితాభిప్రాయములు.

—:o:—

శా॥ శ్రీమన్మాడ్గుల ప్రసాదరాయకవి ! నీ చిత్తప్రబోధంబు నే
నామూలాగ్రముఁ జూడఁదోఁచె నహహా ! ఆధ్యాత్మికగ్రంథచూ
డామాణిక్యగతిన్ ముముక్షువద సంధానక్రియాద్యాగమ
స్తోమార్థప్రతిబింబసూచక మహత్సూక్తిప్రజోద్భాసియై.

కురుపాం. మంతిని సత్యనారాయణ నాయుఁడు,
తే 5-6-1953 ది.

చ॥ సుకవి కిశోర ! నీ కయిత చొక్కపుఁదైలిసి జాలువాఱె పా
ఠకులఁ బ్రమోదవార్ధి కెరటంబులఁ దేల్చును చిత్తబోధపు
స్తకమణి, పాపకంటక పథంబునఁ దాట్రిలువారి కండయై
నికట భవఘ్నకల్పకపునీడను జేర్చుఁ; బ్రసాదరాట్కవీ !

ఉ॥ హాయిగఁ గీర్తిగేయముల నాంధ్రసరస్వతి నీ పితామహున్
శ్రీయుతు మాడుగుల్లన స్మరించుచుఁ బాడునుగా విచిత్ర రా
మాయణ కావ్యరాజమున నంకితుఁడౌట సెబాస్ ! ప్రసాదరా
యా ! యిలువాసి వాసిలదొ ? యుత్తమపాండితి నీదు సొమ్మొహో !

టెక్కలి, డబ్బీరు నారాయణ శర్మ,
తే 1-10-1953 ది. కవితా సరస్వతి - సాహిత్య విశారద.

మ॥ భళిరా ! తావకచిత్తబోధకృతి, శుంభత్ప్రౌఢ సాహిత్యత
త్త్వలసద్విద్వద్వదనీకసంస్తవన పాత్రబ్రహ్మవిద్యామహో
జ్జ్వల సిద్ధాంత వచఃప్రబోధనకళా వైశిష్ట్యభావాఢ్యమై
చెలువొందెన్; భవదీయ భవ్యకవితాశ్రీకిన్ నమోవాకముల్.

బ్రహ్మపురము, శిష్యపురమాణువు,
తే 1-12-1953 ది. కవిభూషణ, దండా నరసింహాకవి.

చ॥ భళి భళి! చిత్తబోధకృతి భక్తియు జ్ఞానము సంఘటించి ని
శ్చలమతిఁగూర్చి మోక్షపథసంగతిఁ బాఠకపాళికిచ్చు, ని
ర్మలతరకీర్తివైభవ విరాజితమై యిది సర్వకాలమున్
వెలయునుగాక లోకమున విశ్రుతలీలఁ బ్రసాదరాడ్గురూ!

బొంతలకోడూరు
తే 19-10-1953 ది.

శిష్యపరమాణువు, దున్న సత్యనారాయణ,
కవితానికేతన సభ్యులు.

క॥ ఉత్తమ కవితాపద్ధతి
ముత్తెంబులు పోహణించు మురువున సుకవీ!
చిత్తప్రబోధశతక ము
దాత్తగతి రచించి యశముఁదాల్చితివి భళీ!

మ॥ ధరణిన్ మానవజన్మకున్ ఫలిత మాత్మజ్ఞాన సంపాదనా
చరణంబున్, మఱి సాటిమానవులకా సత్యంబు బోధించి యా
పరతత్త్వంబు నెఱుంగఁజేయుటయు నోప్రజ్ఞానిధీ! యియ్యెడన్
బరఁగించెన్ భవదీయకావ్యరచనాప్రావీణ్య మీయర్థమున్.

క॥ తాతయుఁ దండ్రియుఁ గృతి ని
ర్మాతలు కృతిపతులునగుట తత్కుల సం
జాతుడవగు నీ కరుదే
స్ఫీత కవిత్వ ప్రభావసిద్ధి? కవివరా!

చ॥ అనఘ! కవీంద్ర! మాధ్వుల కులాంబుధిచంద్ర! ప్రసాదరాయ! స
జ్జనగణగేయ! తావక ప్రశస్త కవిత్వ కళాలవాల మీ
ఘనతర చిత్తబోధ శతకంబు వసుంధర విజ్ఞకోటి వ
క్త్ర నళినరాజిఁ దేజరిలుగావుత మా రవితారకంబుఁగన్.

విజయనగరము,
ఉల్లి వీధి,
తే 10-10-1953 ది

కవితాకోవిద
చింతలపూడి సన్యాసిరావు.
కౌముదీపరిషత్తు.

ఉ॥ ఖ్యాతిగఁబట్టి మార్గుల సదన్వయమం దుదయంబుఁగాంచి నీ
తాతలనుండివచ్చు కవితాద్రవిణం బిటు నీకుఁ బిత్ర్యమై
చేతికిరాఁగ భక్తిమెయిఁ జేకొని వడ్డికివేసిపెంచి, దు
ర్నీతిగ దుర్వ్యయమ్ము నొనరింపక దానిని చిత్తబోధమన్
భూతలమందుఁబెట్టి స్థిరభూతముగా నొనరించినాఁడవే!
నీతరమందెగాక యిది నీ కులమందుజనించువారి సా
మ్మై తగుకీర్తిఁగూర్చుత మయారె! ప్రసాదకవీశ! యింకనీ
కైత విధంబుఁదెల్పెదను గాంచఁగ నిష్కలుషప్రవాహమై
శీతలవాక్ప్రచార జలశీకరముల్ వెదచల్లి నీ ధరి
త్రీతలమెల్ల సత్ఫలపరీతముఁగా నొనరించు నెంతయున్.

విజయనగరము,
తే 10_10_1953 ది.

పండిత, ఆకుండి వేంకటశాస్త్రి,
రిటైర్డు సంస్కృత కళాశాలా ప్రధానాంధ్రోపాధ్యాయుఁడు
నిఘంటు కార్యస్థాన పండితుఁడు,

ఉ॥ మాయురె, చిత్తబోధకృతి మానితవైఖరిమీఱ భక్తలో
కాయతమైనపద్ధతి శుభాయతబుద్ధి నుపన్యసించి, ని
శ్శ్రేయసమార్గముం దెలియఁజేసి రచించితివౌర! శర్వపత్
తోయజభృంగమా! సుకవిధూర్జటి! మార్గ ప్రసాదరాడ్గురూ!

చ॥ మృదుపదపత్రి సంభరిత మేదురభావమరందయుక్తి స
మ్మదమొదవించుఁగాదె బుధమండలబంభరపంక్తికిన్ భవ
ద్విదిత సుపద్య పద్మతతి, విద్వదనీకవతంసమా! హృదిన్
గదలుచు త్వత్కవిత్వరచనా సుపచేళిమకున్ నమస్కృతుల్.

మందరాడ,
తే 15_12_1953 ది.

శిష్యపరమాణువు,
గెడ్డాపు వేంకట సత్యనారాయణ.

క॥ శ్రీ మాడ్గుల వంశాంబుధి
సోమా! అష్టావధాన సురుచిరకవితో
ద్దామా! సత్కావ్యసుమా
రామా! సూర్యప్రసాదరాయ కవీంద్రా!

క॥ మించిన దీక్షామతి నేఁ
గాంచితిఁ జిత్తప్రబోధకావ్యము భవదీ
యాంచిత రచనా భవ్యము
ప్రాంచన్నయ నవ్య మార! పండితతిలకా!

తే॥ జ్ఞాన సూర్యప్రసాదము మానసాంబు
జప్రమోదమై వెల్గు చిత్తప్రబోధ
కృతి నిరంతర మిద్ధాత్రి నెసఁగుఁగాత!
శతవధాన నిధాన! ప్రసాదరాయ!

శ్రీకాకుళము, విద్వాన్,
తే 12-10-1953 ది. చిలకా వేంకట కృష్ణదాసు.

ఉ॥ ఓయి ప్రసాదరాయ విబుధోత్తమ! విస్మయకృన్మనోహరా
మేయ మనీష యోగివరమృగ్య విశేషవినూత్న దివ్యభా
వాయతనంబు నైజ హృదయాబ్జకళా ప్రతిబింబ రూపకం
బై యలరారు నీదు కృతి నారసినాఁడ ముదంబెలర్పఁగన్.

క॥ సత్యానందకరంబును
బ్రత్యయజనకం బఘఘ్నపదవరమహిత
ప్రత్యాహారము ఘనరుచి
యత్యాశ్రియ మిట్టి కవిత హారిరూపమెగా!

క॥ సమభావాన్వితమయ్యు న
సమభావాన్విత మపార జపవేద్యంబ
య్యు మహానందాజపవే
ద్యము తావక కవితఁగల రహస్యంబు సఖా!

కురుపాం, నడిమింటి గుంపసోమశర్మ,
తే 19-12-1953 ది. శ్రీ కురుపాం సంస్థానాస్థానకవి.

సీ॥ శాంతి దాంతిక్షమా సత్యశీలత గన్న
పట్టుశాలి కులాబ్ధి పార్వణశశి
తాతతండ్రులనుండి తార్కొన్న కవితా మ
తల్లి నారాధించు ధన్యతముడు
అష్టావధాన శతావధానములందు
ఖ్యాతి నార్జించిన ఘనమనీషి
ప్రథిత భక్తి జ్ఞాన వైరాగ్య బోధక
గ్రంథ నిర్మాణ ధురంధరుండు

తే॥ మాడ్గులాన్వయ రత్నమై మహి వెలుంగు
సరస వేంకట సూర్య ప్రసాద రాయు
డనగ నాంధ్రావని బ్రసిద్ధి నందినట్టి
నీ మహిష్ఠ భాగ్యమ్ము వర్ణింప దరమె ?

క॥ చిత్తప్రబోధ కృతి స
చ్చిత్తములను జ్ఞానసుధను జిందించు మహో
దాత్త కవిత్వ పటుత్వో
బత్తించి రచించి తౌర ! యాంధ్రకవీంద్రా !

పొందూరు,
తే 10—1—1954 ది.

కవితాకోవిద,
అల్లంసెట్టి అప్పయ్య.

ఉ॥ ఆరయ మఱ్ఱివిత్తనమునందుఁ దనర్చు తదీయమైన ధా
త్రీరుహ సూక్ష్మరూపము గతిన్ జెలువొందిన తత్త్వబోధవి
స్ఫారి కళాప్రశస్తిఁ గడుజానగు తావక చిత్తబోధ మిం
పారఁ బఠించి సమ్మదమునందితి; మాడ్గుల ప్రసాద రాట్కవీ!

బంగారమ్మపేట.
తే 10—1—1954 ది.

వంగపండు లక్ష్మీనాయుడు,
ప్రధానాంధ్ర పండితుఁడు, స్థానికోన్నత పాఠశాల సాలూరు.

కం॥ మించిన వేడుకమై నేఁ
గాంచితిఁ జిత్తప్రబోధ కావ్యము, తత్ప్రో
దంచత్కవితామృతము హృ
దంచితరోగములఁ బాపుటబ్రిమె ? సుకవీ !

పొందూరు, తే 10—1—1954 ది } ఆచంటి సూర్యనారాయణమూర్తి,

⊕ ⊛ ⊕

మ॥ కవితాతత్త్వరహస్య వేదివయి ప్రఖ్యాతిన్ విరాజిల్లు నీ
ప్రవిలాసోల్లసితావధాన కవితా వైదగ్ధ్యము న్మెచ్చ స
త్కవులున్. తావక చిత్తబోధకృతి సాకల్యంబు వీక్షించి స
త్కవు లౌటబ్రిమె? దేశికోత్తమ! నమస్కారంబు నీ వాణికిన్

శ్రీ హరిపుర మగ్రహారము, తే 3-1-1954 ది } శిష్యపరమాణువు, బొత్స అప్పలస్వామి నాయుడు.

⊕ ⊛ ⊕

శా॥ శ్రీ మన్మాడ్గుల వంశవారిధి శరచ్ఛ్రీయుక్త జైవాతృకా !
నా మిత్రుండ! ప్రసాదరాయకవిచంద్రా! నీదు గ్రంథంబు నే
నా మూలాగ్రముఁ జూచితన్మయుఁడనై యానందముంబొందితిన్,
సామాన్యంబె భవత్కవిత్వరచనాసామర్థ్య మూహింపగన్

ఉ॥ ఒక్కొక పద్దియంబునకు నొక్కొక రత్నము చాలదయ్య! నీ
చక్కని కావ్యకన్యకను సత్కృతిసేయ నదెంత ధన్యుఁడో!
అక్కజమా! త్వదీయకృతి నందినభర్త, తదీయభూతికిన్
దిక్కగు నీ ఋణంబు నిలఁ దీర్పఁగఁ జాలఁడు కోటి యిచ్చినన్

పొందూరు, తే 10—1—1954 ది. } చుక్క కృష్ణమూర్తి, స్థానికోన్నత పాఠశాలోపాధ్యాయుఁడు.

చ॥ సురుచిర పూర్వవాఙ్మయపు సొంపులునింపులు నాకళించి, యే
యిరువది యేండ్లనుండియొ రచింతువు చిత్రవిచిత్రకావ్యముల్
మఱియుఁగఁ బండితుల్ కవులు మెచ్చజనించిన నీదు చిత్రబో
ధరచన కూర్పదే నవముదమ్ము మజెంత; ప్రసాదరాట్కవీ!

వాడాడ,
Via శ్రీకాకుళము.

బంకుపల్లి రామజోగారావు,
తే 3-1-1954 ది.

ఉ॥ హత్తిన చిత్రబంధముల నన్నిఁటి నంతముఁజేయు సద్గురూ
పాత్తమహిష్ఠధర్మవచనావళి నీదగు చిత్రబోధ మా
యత్త మొనర్చుఁ బాఠకులకౌర ! ప్రసాదకవీంద్ర! నీకవి
త్వాత్త సుధా రుచిప్రథిత తత్త్వమనీష నుతింపఁ జెల్లదే ?

బొంతలకోడూరు,
Via శ్రీకాకుళము.
తే 5-1-1954 ది.

విద్వాన్, ఆయుర్వేదాచార్య
వడగకాస్త్రిభము
కవితానికేతన సభ్యులు

ఉ॥ నీ కవితాకుమారిక వినిర్మలమానస, అమెకన్నులం
దే కద భూరిశీతలము తీయఁదనమ్మును మిక్కుటమ్ము, చీ
కాకుల నున్నవారల నఖండముదంబుధిఁ దేల్చునవ్వి; రా
కాకుముదాప్త నద్యశముఁ గాంచుము నీవు; ప్రసాదరాట్కవీ!

గోవింద వేంకట నరసింహ శర్మ.
తే 3-1-1954 ది.

వాడాడ,
Via శ్రీకాకుళము.

శుద్ధి పత్రిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
3	23	జనయాధ	జనయూధ
10	21	నూపుర మల	నూపుర మల
14	16	గుణవిధాన	గుణనిధాన
15	20	పరవిచారు	పరవిచారు
20	22	నజస్ర సౌముఖ్య	నజస్రము సౌఖ్య
21	10	నిద్యముల్	నింద్యముల్
40	21	యనఘుఁడు దురుగుణ	యనఘుఁ డూరుగుణ
42	17	కలివరుఁడు	కవివరుఁడు
44	10	నినాదవ్రివాద	నినాద సంవాద

గమనిక :—

వ్యవధి చాలమి విడిచిపెట్టఁబడిన ముద్రాస్ఖాలిత్యములను ద్వితీయ ముద్రణమున సవరింపఁబడును.

గ్రంథకర్త.

శ్రీరాజరాజేశ్వరీ స్తవము

శ్లో॥ శ్రీబ్రహ్మాది సమస్త నిర్జర శిరః కోటీర కోటీమణీ
భానీరాజిత పాదపద్మయుగళీం సద్భక్త రక్షామణీమ్,
రాజద్రాజ సుధార సోల్బణ కళామాధుర్య సంభాషిణీం
వందే పూర్ణశశాంక సన్నిభముఖీం శ్రీరాజరాజేశ్వరీమ్.

విఘ్నేశ్వర స్తవము

శ్లో॥ శ్రీమద్భక్త మనోంబుజాతతరణిం మాద్యద్గజేంద్రాననం
భూమీభృత్ప్రియపుత్రికాగ్రతనయం మాధుర్య సంభాషణమ్,
బ్రహ్మేంద్రాది సురార్చితాంఘ్రియుగళం విఘ్నాటవీపావకం
వందే సర్వవిపద్గిరీంద్రభిదురం మత్తాఖురాడ్వాహనమ్.

సరస్వతీ స్తవము

శ్లో॥ యా దేవేంద్రసతీ ముఖాఖిల సురీ సంఘాత సంపూజితా
యా నీహార పటీర పారద శరద్రాకేందు శుభ్రాంగికా,
యా వాహీకృత జాలపాద్విహరణ వ్యాలోల కేళీరతా
యా పద్మోద్భవమానసాబ్జభసలా సా పాతు మాం శారదా.

సీ॥ తల్లియుఁ దండ్రియుఁ దగుగురుండును దేవుఁ
డును నీవ యని యుల్లమునఁ దలంచి
లలిత సత్కవితా విలాస సద్గోష్ఠి న
న్మజ్జీవితైక లక్ష్యముగఁ జేసి
మదిలోనఁ బరమాత్మ మానక భజియించి
నీ కృపామహిమ గణించి మించి
సద్గ్రంథరాజంబె సద్ధితుం డనియెంచి
బుద్ధిమంతులఁ జుట్టములుగఁ జూచి

యీనికేము మెలంగుచుంటి నట్లగుట నీవు
సంతతంబును మన్మనోబ్జాతసీమ
నధివసించి మదీయ జిహ్వావిశుద్ధ
మండితాననాసీనవై యుండు మమ్మ!

శ్రీ సద్గురు ధ్యానము

తే॥ శ్రీమహిత దివ్యవిజ్ఞాన సిద్ధికల్మి
యోగసంరూఢవరణి ననుత్తమంపు
గతిగ బ్రహ్మస్వరూపంబుఁగా వెలుంగు
సచ్చిదానందు సద్గురు సంస్తుతింతు.

తే॥ తత్పదార్థముఁ ద్వంపదార్థంబు నసి ప
దార్థమును దానయై యభేదార్థమగుచుఁ
దత్త్వమసి ముఖ్య లక్ష్యార్థతత్త్వమై స
దా వెలుఁగు గురుదేవు నాత్మను భజింతు.

తే॥ అణువులం దెల్ల నణువై మహత్తునందుఁ
దా మహత్తయి మూలతత్త్వంబు నగుచు
సచ్చిదానందమూర్తి ప్రశస్తి వెలుఁగు
సద్గురుబ్రహ్మ నాత్మలో సంస్తుతింతు.

దేశికాభివందనము

శ్రీమంతున్ కొడుకొల్లు వంశజలరాశిప్రోద్ధ జైవాతృకున్
ధీమద్వర్యుని వేంకటేశ సుకవిన్ దీవ్యద్యశున్ మద్గురున్
నీమం బొప్ప నెడంద తమ్మివిరిలో నిష్ఠా గరిష్ఠ ప్రతి
ష్ఠా మాన్య స్ఫుట భక్తియుక్తిని బ్రశంసల్ జేసి ప్రార్థించెదన్.

శ్రీరస్తు

అవతారిక

—/o/—

శ్రీయువతీ లలామ మెదఁ
జెన్నుఁదనర్చ విరాజమాన శం
పాయుత నీరద స్ఫురణ
భాసిలి సంశ్రిత చాతకాళి కా
ప్యాయముఁగూర్చు విష్ణుఁడు శు
భస్థిర సత్కృప వెల్గ సత్యనా
రాయణ నామధేయుఁ గృతి
రాయ సజనశ్రీముఁ బ్రోచుగాఁ బ్రీతన్

సీ॥ ఏ తన్వి జనకుఁడు ఖ్యాతిఁ జెన్నొందు చిం
తామణీ ముఖ్య రత్నాకరుండు
యే భామ సోదరుం డీశ్వరు మౌళిపై
నింపు సొంపారు మవ్వంపుబువ్వ
యే ధన్య హృదయాధినాథుఁ డాశ్రితలోక
ఘోరసంసార విదారకుండు
యే రామ పుత్త్రకుం డీరేడు జగముల
సృష్టించి మించు విశిష్టమూర్తి

యే లలిత పాణి నిజభక్తపాళిఁ గరుణ
సర్వసంపద లిడి ప్రేమ సాఁకుచుండు
నమ్మహాదేవి శ్రీదేవి యహరహంబుఁ
గృతిపతి నిశాంతసీమ వర్తించుగాత !

శా॥ శ్రీకైలాసగిరీంద్రసౌధమున గౌరీదేవితోఁ గూడి య
స్తోకానందముమై స్వభక్తజనసంతోషంబు సంధించు గౌ
రీకాంతాపరుఁ డోముగాత వితతప్రేమానురాగాంచిత
శ్రీకారుణ్యరసాత్ముఁడై కృతిపతిన్ శ్రీ సత్యనారాయణున్

సీ॥ దక్షిణస్థిత భర్తృతనుకాంతిసంతతుల్
సౌదామినీ జాల సరణి నెఱప
భాసురతరరత్నభాసిభూషణరోచు
లింద్రకార్ముకశోభ నింపునింప
సురుచిరమందహాసరుచిప్రతానక
మ్మైరమ్మదప్రభ నలవరింపఁ
గమనీయవరకళాకలితవీక్షణపాళి
లలితబలాకాళి చెలువువెలయ

మేనికాంతులు చీకట్లు నీనుచుండ
నగతనూజాతనీరద మతిరయమున
రిపుదవాగ్నులపొగరు హరించి మించి
మత్కృతి కుమారికానాథు మనుచుగాత !

చ॥ అతులితవేదనాదము లహర్నిశ మానన గహ్వరంబులం
బ్రతినినదంబులీన సురరాజముఖామరు లెల్లఁ గొల్వఁగా
సితవనజాత పీఠిక వసించి జగత్ప్రితతిన్ సృజించు త
చ్ఛతధృతి మత్కృతీశ్వరుఁ బ్రశస్తచిరాయురుపేతుఁ జేయుతన్

మ॥ చతురోదార శతావధాన కవితాసంపత్తి నంధించి, పృ
థ్వీతలాధీశ సభాంగణస్థలములన్ విఖ్యాతి శోభిల్లఁ బం
డిత సత్కారము లందఁజేసి, దయనన్వీక్షించు వాగ్దేవి, సం
తతమున్ మత్కృతి కన్యకాధవు వచోధామంబుఁ గావించుతన్

మ॥ చెలువుం జిల్కెడు సిద్ధిబుద్ధులను స్వస్త్రీరత్నయుగ్మంబు స
ల్లలితానంద కళావిరాజితగుణోల్లాసోజ్జ్వలద్భావసం
కలితోదారమనీషమైఁ గొలువ విఘ్నధ్వంసనఖ్యాతి భా
సిలు దేవుండు గణేశుఁ డోముతఁ గృపన్ శ్రీసత్యనారాయణున్

సీ॥ ఏ పుణ్యతల్లి సమిద్ధపాతివ్రత్య
రమణీయగుణయైన రామమాంబ
ఏ ధన్యతండ్రి మహేశ్వరారాధనా
నయశీలి విజయబాలయమనీషి
ఏ మాన్య గృహిణీలలామ సద్గుణధామ
యై ఖ్యాతిఁ గన్న సన్యాసమాంబ
ఏ గణ్య పుత్రిల మేనును సింహారా
యాభిఖ్యనెసఁగు నా యనుజుఁడొకఁడు

ఏ కవివరేణ్యుఁడెన్న సుశ్రీక మౌద్గ
వంశ దుగ్ధాబ్ధి పూర్ణ సుధాంశుమూర్తి
అతని మత్పితృదేవు నుద్యద్యశస్కు-
వీరభద్ర సీతారామ విభుఁ దలంతు

క॥ అని యిష్టదేవతా వం
దనమును గురునుతి యొనర్చి ధరణి నొక కృతిన్
జనశుభదాయకమతి విర
చన మొనరుప నెంచియున్న సమయమునందున్

సీ॥ తనకీర్తి దశదిశాధవళాయతాక్షుల
హాళిపై విచికిలమాల గాఁగ
దన పరాక్రమము ధూర్తవిరోధి జనయోధ
ధాత్రీరుహకుఠారధార గాఁగ

దన ప్రవర్తనము సజ్జనలోకమునకెల్ల
నురుమోద మిచ్చు చేయూఁత గాఁగఁ
దన ప్రజ్ఞ సంస్కృతాంధ్ర కవిత్వతత్త్వవి
జ్ఞానైక భావప్రసారి గాఁగ

ధాత్రి వెలయు నాగేశ్వరగోత్రయుక్త
విమల మంత్రిని వంశాబ్ధికుముదహితుఁడు
పుణ్యావృషలాఖ్య వర్ణరాడ్భూషణుండు
ప్రథిత సుగుణుండు సత్యనారాయణుండు

సీ॥ ఒక యోర సముదార సకలశాస్త్రజ్ఞ
పండితప్రముఖు లుపన్యసింప
నొక వంక నకళంక సుకవిలోకము తన
విజయాంక పద్యముల్ వేడ్కఁ జదువ
నొకచాయ వరగాయక కదంబ మంచిత
శ్రావ్యసంగీత ప్రశస్తి నెఱప
నొక చెంత స్మితకాంత వికసితాననపద్మ
లగుచు బుత్త్రులు సేరి యనుసరింప

నొక యెడ స్వకీయసేవకప్రకర మొలసి
విశదభయభక్తియుక్తి సేవించుచుండఁ
జక్కదనముల కిక్కయౌ సౌధసీమ
ఘనతరాసనమున నుండి ఘనుఁడతండు

మ॥ ఘనకుంభోద్భవ గోత్రసంజనితుఁ బ్రఖ్యాతాంధ్రభాషారమా
వనజాక్షీచరణాంబుజాతకటకప్రస్ఫీతవజ్రోపలా
చ్ఛ నితాంత స్ఫుటకాంతి కాంత సుయశస్సాంద్రున్ విశేషజ్ఞబం
ధు నయస్ఫారపవిత్రహృద్వనజు నన్నుం గాంచి పల్కెం గృపన్

తే॥ కవితచే విభవమ్ముచే ఖ్యాతిఁగాంచి
మించు వంగడమందు జన్మించినావు,
గని మణియె కాక తోఁచునే కాచశకల
మరయ; సూర్యప్రసాదరాయకవిచంద్ర!

సీ॥ ఆంధ్రసంస్కృతభాష లందు సత్కావ్యముల్
పెక్కు రచించి పెంపెక్కినావు
జ్యోతిష వైద్య శాస్త్రము లాంధ్రమున వ్రాసి
విజ్ఞాన మూర్తివై వెలసినావు,
సకలపురాణప్రసంగ విశిష్టత్వ
భావప్రదర్శివై పరఁగినావు,
అష్టావధాన శతావధానమ్ముల
నాచరించి యశంబు నందినావు

శంకర పదాబ్జయుగ్మపూజా మహత్త్వ
లబ్ధ కవితా విశేష విలాస మతుఁడ
వాప్త హితుఁడవు, మాద్గువాశాబ్ధిచంద్ర!
ప్రథిత సుగుణ సాంద్ర! ప్రసాదరాట్కవీంద్ర!

చ॥ జయపురవల్లభుండు కవిచంద్రుఁడు విక్రమదేవవర్మయున్
నయమతి క్షత్రవంశజననాథుఁడు కృష్ణమనాయకేంద్రుడున్
సుయశుఁడు వాసిరాజకులశోభితరత్నము సీతరాముఁడున్
నయమున నిన్ను గౌరవ మొనర్చి తనర్చిరిగాదె? సత్కవీ!

ఉ॥ విద్యలకెల్ల నుత్తమపువిద్య కవిత్వము, దానిబొందుగన్
హృద్యతరైక కీర్తి లభియించును, దాన సురేంద్రలోకవుం
బోద్యదుదారసౌఖ్యముల బొందగవచ్చు ననశ్వరస్థితిన్,
విద్య యొసంగరానిదియు విశ్వమునందొకఁడున్నె? సత్కవీ!

తే॥ క్షమయు దాతయు సద్గుణగ్రాహియు నగు
ప్రభువు సుకృతంబుకలిమి లబ్ధమగుఁ గాని
ప్రవిమలుఁడు సమర్థుండు విద్వాంసుఁడైన
కవి లభించుట భాగ్యమ్ము గాదె? మిత్ర!

ఉ॥ మానితసత్కవీంద్రగణమండన! ధారుణిలోన సప్తసం
తానములందునుం గృతి ప్రధానము, విశ్రుతకీర్తిభాగ్యసం
ధానము, సుస్థిరం బగుట తథ్యము, గావున దానిమాను సం
ధాన మొనర్పు మందిత సుధామధువాగ్రచనావిశేషతన్

శా॥ అద్వైతోజ్జ్వల తత్త్వసారవిభవ వ్యావృత్తవిజ్ఞాన సం
పద్విఖ్యాతి నెసంగు సత్కృతి జగన్మాన్యప్రభావస్థితిన్
విద్వద్వర్యమనోనురంజన గుణస్ఫీతక్రియాయుక్తి యు
ష్మద్విద్యానిపుణత్వ మేర్పడుగతిన్ సంధింపు; విద్వత్కవీ!

మ॥ అని కర్పూరపుతమ్మలంబును మహోద్యత్కాంతిమన్మౌక్తికా
ఘనహారంబు సుగంధిచందనము యోగ్యంబైన వస్త్రద్వయం
బును నర్పించి పవిత్రభావమున సంపూజించి సంతోషభా
వనరారాజదపాంగవీక్షణకళాభ్రాజిష్ణుఁడై యుండఁగన్

తే॥ తత్కృత సపర్యలంది యుద్యత్ప్రమోద
రసభరిత హృత్ప్రఫుల్లనీరజుఁడ నగుచు
నతనిఁ గన్గొని సద్భావ మతిశయిల్ల
హృద్యతరసద్యఫణితి నే నిట్టులంటి

శా॥ శ్రీమన్మంత్రిని వంశదుగ్ధజలధిన్ శీతాంశునింబోలె నెం
తే మాన్యస్థితి నుద్భవిల్లి జగతిన్ దీనార్థిచాంద్రీపతత్
స్తోమంబుం గరుణామృతాంశువుల సంతుష్టిం బ్రసాదించి యా
ద్యామోద్దీప్తయశుండవైతివి, సుధీంద్రా! సత్యనారాయణా!

సీ॥ అనుభవించియు దీని ననుభవింపఁగఁ జేయు
సువిశాలహృదయభాసురత గలిగి
పఠియించి యొరులచే పఠియింపఁగాఁ జేసి
జనులను సవరించు శక్తి గలిగి
యాదరించియుఁ బలు లాదరింపఁగ వన్నెఁ
గాంచెడుసుగుణవర్గంబు గలిగి
పూజించి సత్కవుల్ పూజింపఁగా మెప్పు
వడయు భాషాదేవిభక్తి గలిగి

వరలు నెవ్వఁడు మంత్రివి వంశవార్ధి
విధుఁడు సత్యనారాయణవిభుఁడు సుగుణ
శుభుఁడు భాషాపరిపోషణపరిభుఁ డతంగఁ
బొగడవడు సన్ను నెన్న మాబోంట్ల వశమె ?

శా॥ ఔదార్యంబున కాటపట్టు, వరవిద్యాశక్తికిం దోడు, స
మ్మోదం బిచ్చెడుకార్యదీక్షకు గృహంబున్, సద్గుణశ్రేణికిం
బా టౌచిత్యముతావు, ధైర్యమునకుం బ్రాకారమైయొప్పు కీ
ర్త్యాదాయా ! భవదీయసచ్చరిత వర్ణ్యం బెటుఁగాకుండునే ?

సీ॥ సతత యాతాయాత సత్పండిత కవిపం
క్తిసుందరం బెన్న నీ మందిరంబు
వినమిత శాత్రవ జనలోక దారిద్ర్య
భక్షణం బెన్న నీ వీక్షణంబు
సారహీర పటీర శారద నీరద
సమ్మూర్తి యెన్న నీ చారుకీర్తి
అభ్యర్థి నిచయ గృహాంగణస్థలరమా
నర్తనం బెన్న నీ వర్తనంబు

పార్వతీనాథపదయుగ ప్రవణమతివి
శోభనీయ కవిత్వ తత్త్వాభిరతివి
పుణ్యతరకార్యవర్గ సమ్మోదగతివి
అమలగుణిసఖ్య ! సత్యనారాయణాఖ్య !

తే॥ మించు సత్కీర్తి గడియించు మంచిబుద్ధి
నెలమి నీయందు సంధించె సృష్టికర్త
పూవున సుగంధము ఘటించు పోలుపువెలయ
నమలగుణిసఖ్య ! సత్యనారాయణాఖ్య !

సీ॥ నీ నిర్మలేక్షణానీకమ్ము మధురభా
వప్రసన్నత్వదీప్తమ్ము సుమ్ము
నీ మనోహర వచోనియమమ్ము జనమాన్య
తమమైన సత్యబద్ధమ్ము సుమ్ము
నీ కోమలపు మనోనీరేజ మవ్యాజ
కరుణామరంద యుక్తమ్ము సుమ్ము
నీ సాధుతరకీర్తనీయప్రవర్తన
మరి జనతాభినంద్యమ్ము సుమ్ము

తే॥ నీ పవిత్ర చరిత్రమ్ము నిఖిల సుజన
గణ వినుతి పాత్రమై కీర్తిఁ గాంచు కతన
ధన్యతమసంభవుండవై తనరినావు;
అమలగుణధుర్య ! సత్యనారాయణార్య !

తే॥ పండిత జనోపకార సద్భావ మొకటి
అమలకరుణాఢ్యమయిన నీ యాత్మయొకటి
మణివలనఁ గంకణంబు కంకణము వలన
మణి మెఱయునట్లు మెఱయు శుంభద్గుణాఢ్య !

ఉ॥ శ్రీమహిమాఢ్యవై భవ విశేషములన్ బుధలోకమాన్యవి
ద్యామహితప్రసిద్ధి సముదారమనీష నెనంగి సత్కవి
గ్రామణిపోషణంబును స్థిరంబుగ సేసి, కవిత్వసాహితీ
శ్రీమహిమంబుఁ గంటివి, ప్రసిద్ధము నీచరితంబు; ధీమణీ!

చ॥ వరగుణి! పూర్వభూపతులవై ఖరి సత్కవిసంస్తవార్హసు
స్థిరతరకీర్తివై భవవిశేషములన్ ఘనకావ్యరత్నమం
దిరములఁ బ్రీతిమై మెలఁగు నీవు సుహృన్మతిఁగావ్యమొందునం
బరమునఁ గూర్చి యిమ్మనుట భాగ్యముగాదె? సుధీసుధాకరా!

క॥ కృతిదాన మిచ్చునతఁడును
గృతి దానముఁ గొన్నయతఁడు హృద్యస్థితి శా
శ్వతమగు యశస్సుఖంబుల
క్షితిఁగందురుసుమ్ము, సుకవిశేఖరవినుతా!

క॥ చిత్తప్రబోధ మను పే
రిత్తించి జనాళికెల్ల నాత్మజ్ఞానా
వృత్తి ఘటించుటలోఁ గడు
నుత్తమ మగు కృతి రచింతు, నురుగుణగణ్యా!

శా॥ కారుణ్యాంచితభావ! మత్కృతిసుతన్ గళ్యాణినద్దాని నిం
పాఱం బ్రేమపురాణిగాఁ గొని శుభవ్యాసంగలీలావహో
దారప్రజ్ఞ శివాంఘ్రిపద్మయుగళధ్యానైకపుణ్యక్రియం
జూఱం గొమ్ము సుఖస్థితుల్; విబుధరాట్చూడామణీ! ధీమణీ!

శా॥ వృద్ధుల్ మెచ్చెడు లీల నీకును లసద్విజ్ఞానయోగైక సం
బద్ధానందమనీషతో నుపనిషద్వాక్సారమై యొప్పు స
త్సిద్ధాంతంబులు బోధసేసి యసకృచ్చిద్యోగసౌఖ్యమ్ముఁదా
నిద్ధస్ఫూర్తి ఘటించుఁజుమ్ము, హిత! నా యీ కావ్యకళ్యాణియున్

వ: క్షమనీ శబ్దపురాణి బోధమయు వాచారూఢిమన్నించి భక్తి మహేశాంఘ్రిసరోజయుగ్మము నెదం గీలించి విజ్ఞానభావము మై నొందు మఖండమైన శివజీవైక్యానుసంధాన సౌఖ్యము; శ్రీమంతినివఃశవారిధి శశాంకా! సత్యనారాయణా!

క: అని గౌరవయుత భాష
ము్మన విన్నపమాదరించి మోదమ్మున నా
తని యనుమతిఁగొని యిట్లు త
దనఘుతరకులావతార మభివర్ణింతున్.

నాయకవంశాభివర్ణన

సీ: శ్రీమద్వసుంధరాభామిని జనలోక
రత్నకంధరహారరత్న మనఁగ
సర్వసర్వంసహా పక్ష్మేందుసమముఖీ
లలితాలికస్థల తిలక మనఁగ
ధాత్రీసరోజాతనేత్రా శిరోభాగ
భాగుదార సువర్ణపటు మనంగఁ
గుంభినీ శితిమేఘకుంతలా నాసికా
గ్రములంబమాన మౌక్తిక మనంగఁ
దనరుఁ జతురబ్ధిపరివృతవనధిమేఖ
లాతలాఖిలపురగణ రాజమనఁగ
భాసిత సితాబ్జగేహినీ పాదజలజ
ఝర్మనూపుర మల కురుపాముపురము.

తే: ఆ పురంబున సత్యధర్మానురక్తి
సజ్జనావన కుజన శిక్షా ప్రసక్తిఁ
బ్రథిత శివకేశవాభేద భక్తిఁగలిగి
లలితతరకీర్తి వెలయుఁ గాపుల కొలంబు

తే॥ ఆ కులమ్మున కెల్ల నాయక మనంగ
భవ్యతరపుణ్య సత్క్రియాప్రథితమగు ప
విత్రకీర్తి నాగేశ్వర గోత్రయుక్త
భాసమానైక మంత్రినివంశ మమరు

సీ॥ మంత్రినివారు నిరంతరంబును సత్య
ధర్మసద్గుణయుక్తిఁ దనరువారు
మంత్రినివారు రామాయణాదిపురాణ
సంశ్రవణాసక్తి జరగువారు
మంత్రినివారు సమ్యగ్బుద్ధి సుకవుల
శిష్టుల బుధులఁ బూజించువారు
మంత్రినివారు శుంభత్సర్వభాగ్యవై
భవకీర్తియుతులౌచుఁ బరఁగువారు

సచ్చిదానందుఁ డగు రామచంద్రు పాద
భక్తి గలవారు మంత్రినివార లనుచు
జగతి బుధజన సన్నుతి నెగడువారు,
వారి వర్ణింపఁ దరమె యెవ్వారికైన.

తే॥ అట్టి పావనవంశ మం దవతరించి
సర్వజనలోకలోచనోత్సవ మొనర్చి
సజ్జనావన దీనపోషణము సేసి
కడు యశముఁగాంచె రామినాయుఁడు ధరిత్రి.

క॥ ఆతఁడు సద్గుణగణవి
ఖ్యాతుఁడు నీహార హీర హార దర యశో
జాతుఁడు కవి నుత చరిత
స్ఫీతుఁడు దా గౌరమాంబఁ బెండిలి యాడెన్.

క॥ ధీరుఁడగు రామినాయుఁడు
గౌరమయందుఁగనె సకల కళ్యాణగుణో
దారాన్వితులన్ సుమతుల
నారాయణభక్తియుతుల నలువుర సుతులన్.

సీ॥ వితత ధర్మాధర్మ విజ్ఞాన విద్యావి
నయశీలుఁ డగు కూర్మనాయకుండు
చారుసౌందర్యవిస్ఫారాంగ జితపుష్ప
సాయకుండగు సోమనాయకుండు
సకలయాచక జన సదభీష్టనిచయప్ర
దాయకుండగు కృష్ణనాయకుండు
రమణీయకీర్తి విక్రమ దాన సద్గుణ
నయుఁడు జగన్నాథనాయకుండు

అను నలువురాత్మజుల మురహరి చతుర్భ
జములపోల్కి విరించ నాస్యముల జోక
రామినాయుఁడు సద్యశోధామకుండు
డెందమింపొంద గౌరమయందుఁ గనియె.

శా॥ అందున్ నాల్గవవాఁడు విష్ణుపదలగ్నాత్మజ్ఞుఁడుద్యద్యశో
సంయుం డంచితభావయుక్తుఁడు జగన్నాథాఖ్యుఁ డుర్వీజనా
నందప్రక్రియ నన్నమాంబనుమఱిన్ సద్గణ్య జోగాంబికన్
అందం బొప్పఁగఁ బెండ్లియాడె స్వజనాహ్లాదానుసంధానుఁడై.

ఉ॥ ఆ యనఘుండు జోగసతియందునఁ గాంచె జనైకవంద్యతే
జోయుతులన్ యశస్కుల విశుద్ధమనస్కుల సంతతావితా
మాయికులన్ మనోజ్ఞులఁ గుమారుల నిర్వుర ధన్యు సత్యనా
రాయణనాయకాగ్రణి, గుణాంచితశీలుని గుంపసామినిన్.

క॥ అం దగ్రియుఁడు విద్యా
సంసాత్మాంబుజుఁడు సత్యనారాయణుఁ డా
నందకధర పదవందన
సందీపితభావనుండు చర్చింపంగన్.

తే॥ ఆంధ్రసంస్కృతభాషా రహస్యవేది
నిఖిల సద్గుణవజ్జన నిచయ మోది
తతవిమల సాత్త్వికైక పదార్థఖాది
యౌర! మంతిని సత్యనారాయణుండు

క॥ సింహపరాక్రమవంతుఁడు
సింహప్రేక్షుఁడు పురుషసింహుఁడు కవిరా
ట్సింహానతుఁడు మత్యమజిత
సింహుం డతఁ డెన్న స్వకులసింహుఁడు జగతిన్.

క॥ తనచేతి కున్న గంటం
బనవరతము నఖిలసజ్జనావనమును దు
ర్జనశిక్షణము నొనర్పఁగ
ఘనుఁ డాతం డెసఁగు ధర్మకలితమనీషన్.

క॥ గోదాన కనకదాన ధ
రాదానాదుల నొనర్చి బ్రాహ్మణవరులన్
మోదితులఁజేసి పుణ్యా
మోదమ్మును గన్న ధర్మమూర్తి యతఁడిలన్.

సీ॥ సత్యవాక్యప్రతిష్ఠానిష్ఠుఁ డొండు
ధర్మభావ విశేషతత్త్వమొకటి
దీనార్థిమోదసంధానబుద్ధికిఁ దోడు
న్యాయార్జితార్థవిన్యాసమొకటి

సత్కవీంద్రవ్రజార్చ్యమనీషకుఁ దోడు
దుష్టధిక్కారసంతుష్టి యొకటి
కడుబీదలం జేర్చు కరుణామతికిఁ దోడు
భాసుర సత్కీర్తి వాంఛయొకటి

తన పవిత్ర సాత్త్విక చరిత్రకు నశేష
మహిమ మలరింప వెలయు సమానుషప్ర
భావుఁడని బుధుల్ గొనియాడఁబరఁగె భళిర !
అంచితగుణుండు సత్యనారాయణుండు.

తే॥ శ్రీసతిని భూసతిని హరి చెందినట్లు
లక్కజెల్లెండ్రినయు ప్రేమ నలరునట్టి
అన్నపూర్ణమ్మ జగ్గమ యనెడు సతులఁ
బ్రీతిమెయి సత్యనాయుఁడు పెండ్లియాడె.

ఆ॥వె॥ ఆతఁ డన్నపూర్ణమాంబిక యందున
బ్రీతిమీఱఁ గాంచెఁ గూతునొకతె
గంగమాభిధాన రంగన్నయువిధాన
ప్రణుత శుభవితానగుణవిధాన

ఆ॥వె॥ ధరణి జనులమెప్పుఁ దగఁ గాంచి వెలయు నా
తని ద్వితీయభార్య ధర్మధుర్య
సతుల మానికంబు జగ్గమ యవిరత
భర్తృపూజనప్రభాసభావ

క॥ న్యాయగుణరత్ననిధియగు
నా యమ్మ పకీరునాయకాభిఖ్యఁ గుల
స్థాయద్దీపకు నొక సుతుఁ
దీయంబునఁ గాంచె బుధనుతిస్థితి మెఱయన్

చిత్తపరిబోధము

క॥ గంగాపార్వతులన్ శుభ
సంగతి మయిఁ గాంచునట్టి శంకరునట్టుల్
రంగుగ నిరువుర సతుల న
భంగప్రేమమెయి నితఁడు బాగుగఁ గాంచున్.

క॥ తనవంశమునఁ బుట్టిన
జనకులఁ దద్బంధుజనుల సన్మిత్రులఁ దా
ననిశము క్షేమంబు స్మితా
ననుఁడై ప్రశ్నించు సత్యనారాయణుఁడున్.

తే॥ సత్యనారాయణున కనుజన్ముఁడై ని
రంతరం బన్నమాట రవంతయేని
దాటి యెఱుఁగనియట్టి సద్వర్తనుండు,
సత్యపథగామియై గుంపసామి వెలయు.

తే॥ సుందరమ్మ కాంతమ్మ యన్ సుదతియుగముఁ
బరిణయంబయి ధర్మపరిభావయుక్తి
సంతతము స్వీయజనలోక సమ్ముదార్థ
సరణి వర్తించు భళి! గుంపసామి ధరణి

ఆ॥వె॥ ఇతఁడు సుందరమ్మ యందునఁ గనె జగ
న్నాథరాయఁ గవిజనైకగేయుఁ
గుణపవిత్రు యోగ్యగుణవిశేషణపాత్రుఁ
బ్రకల పరవిచారు నొకకుమారు

క॥ జను లలర సత్యనారా
యణనాయుడు గుంపసామి యన్నయుఁదమ్ముఁ
డును వర్తింతురు మఱి తమ
మనముల సౌభ్రాత్రగరిమ మల్లడిగొనఁగన్.

క॥ ఘన గుణుఁడు సత్యనారా
యణనాయుఁడు భవ్యయశము నార్జించుచు దా
నసిశమ్ము సత్యధర్మ
పాణయమతిన్ వెలయు సుకవివర్తితుఁడగుచున్.

సీ॥ శ్రీమించు శతధృతి జిహ్వపై భారతీ
తరుణీలలామ యెందాఁకనుండు
వనజాతలోచను వక్షంబుపై రమా
తామరసాక్షి యెందాఁకనుండు
నఖిలేశుఁడగు శివు నర్ధాంగమందు గౌ
రీకమలాక్షి యెందాఁక నుండు
శోభానిధానుఁడౌ సూర్యునిగోరి నా
ళీకినీకాంత యెందాఁకనుండు

తా సుధాంశుతో జ్యోత్స్న యెందాఁకనుండు
ధర జలధిలోన జలము లెందాఁక నుండు
నంతదాఁక ప్రశస్తమాయశముతోడ
నలరుగావుత సత్యనారాయణుండు.

—* భ ష్య ం త ము లు *—

క॥ ఏవంవిధగుణశాలికిన్
శ్రీ విశ్వేశ్వరపదాబ్జసేవాధనికిన్
భావమనోహర కవితా
శ్రీవిశ్రుత సుకవి నిచయ చింతామణికిన్.

క॥ శ్రీశివపదభక్తిరసా
వేశునకున్ సత్కళాప్రవేశునకు మహా
ప్రాశస్త్యబుద్ధినిహత దు
రాశునకు నల కురుపాం పురనివేశునకున్.

చిత్తప్రబోధము

క॥ శ్రీనిధి మంత్రిని వంశాం
భోనిధివరకార్తికీప్రపూర్ణేందునకున్
మానగుణానందునకున్
ధీనిష్ఠాపరిహృతప్రథితమందునకున్.

క॥ ధీరునకు జయంతసమా
కారునకు సుధీనిహిత వికారునకు మహో
దారునకు బ్రహ్మతత్త్వవి
చారునకుఁ బ్రశస్తగుణ నిచయధారునకున్.

క॥ సాయునకు దానజితరా
ధేయునకు మనోజ్ఞనామధేయున కర్థి
ధ్యేయునకున్ సత్కీర్త్యా
దాయునకు సమస్తవిబుధ విధేయునకున్.

క॥ ప్రఘునీయ కళాంబుద్ధా
న ఘటోద్భూతునకు సత్యనారాయణ నా
మ ఘనఖ్యాతున కనిశ ని
రఘుభావన సంచయక్రియాప్రీతునకున్.

తే॥గీ॥ ప్రీతి నభ్యుదయ చయాభివృద్ధిగాఁగ
నేను గూర్చి సమర్పింపఁ బూనినట్టి
పుణ్యతమమైన చిత్తప్రబోధ మనెడు
కృతికి నింకమీఁదఁ బ్రారంభ మెట్టు లనిన.

—/o/—

శ్రీరస్తు

చిత్తప్రబోధము

శ్రీ విజ్ఞాన సమిద్ధ యోగ సుపథ శ్రేయోర్థ మాన్యస్థితిన్
దైవుం బోలె గురుం దలచి, మఱి తత్సేవావిధానార్థ్య స
ద్భావం బూని, తదీయ బోధలను నిత్యం బెంచి, బ్రహ్మైక్య సౌ
ఖ్యావాప్త్యర్థము పూనమంది, పరముం బ్రాపింపు మో చిత్తమా!

మ॥ ఘన సంసార పయోధి యందు నిఁక సౌఖ్యం బెన్నఁ గానంతలే
దనిశం బీశ్వర పాదపద్మ భజన వ్యాపారముం జల్పి యీ
తనువున్ సార్థకముం బొనర్పఁ బరమాత్మం గూర్చి ధ్యానింపు మో
మనసా ! దానను శ్రేయము మొందెదవు సుమ్మా ! నీవు నిశ్శంకమై

ఉ॥ పుట్టిన దానికిన్ ఫలమువో భగవాను ననంతు నీశ్వరున్
గట్టిగ నాత్మలో నిలిపి కమ్రగతి న్నుతి సల్పుచుండుటల్,
పుట్టి ప్రవృద్ధిఁ జెంది చనిపోవు మృగంబును బోలె నున్నచోఁ
బుట్టునె సార్థకత్వ ? మిది పోలఁగ నారసి చూడుము; చిత్తమా !

చ॥ పురుషులు భూతజాలమునఁ, బూరుషులందు ధరామరుల్, మహీ
సురతతి మంత్రవేదు, లిఁకఁ జూడఁగ వారలకంటె నన్నిఁటన్
వరులు ప్రబోధసంకలిత భావులు, గావున బోధయుక్తి సం
సరణవిరక్తి నూని స్థిరసౌఖ్యదు నీశు భజింపు; చిత్తమా !

మ॥ అరయన్ భ్రాంతుఁడు పుణ్యపాపయుతకర్మాలంబ సంసారసా
గర సంజాత మహోర్మికాచయ సముద్గాఢాహతాత్ముండై
దరిఁ గానం డనునట్టి బోధమయసద్వాక్యంబు లాలించి సం
సరణాసక్తిఁ ద్యజించి చిత్తమ ! శివున్ సర్వేశు ధ్యానింపుమా!

ఉ॥ సారములేని సంసరణ సాగరమందు మునింగి దుర్భ్రమన్
దారసు లోఁగి కామముఖదౌష్ట్యములన్ జెరలాడుచున్ మహో
దార పరాత్పర ప్రథిత తత్త్వ విచారణ మాని దుఃఖివై
యూరక యుంటమేలె? సత మోమనసా! శివు నాశ్రయింపుమా!

మ॥ ఘనమాధ్వీరసలిప్త తేజిత లసత్ఖడ్గంబు మండూకని
స్వనరాగంబు గవాస్యసింహము తృణప్రచ్ఛన్నకూపంబు నం
చును ధీమంతులు కాంతఁగూర్చి వచియింతుర్గాదె? తత్సౌఖ్యచిం
తనమున్ దూరముఁద్రోల్చి నిత్యము శివున్ ధ్యానింపుమో చిత్తమా

చ॥ పతిహిత మాత్మఁగోరి జనవర్గము మెచ్చెడునట్టి ధర్మపు
న్మతిపొంది భర్తృసేవలు సమంచితలీలఁ బొనర్చుసాధ్వి సం
సృతి జలధిప్లవం బదియె చిక్కినమే లటు చిక్కకున్న సం
తత పరమాత్మయోగమున ధన్యతఁ బొందుము నీవు; చిత్తమా

ఉ॥ ఏటికి సౌధజాల? మది యేటికి దారసుతాప్తబంధు? లిం
కేటికి నైహికేచ్ఛ? లిబులేటికి సంసృతిబంధవాంఛలున్?
కాటికి నేఁగువేళ నవి కానుక కియ్యవి చెల్లవయ్యె! నీ
కేటికి వట్టిభ్రాంతి? జగదీశ్వరుని న్భజియింపు; చిత్తమా!

ఉ॥ దారుణబంధహేతు ధన దారకుమార దురీషణత్రయీ
ధారణమాని, సజ్జనుఁడు, తత్త్వవివేకము నూని యోగసం
చారణబుద్ధి మోక్షపథసంగతిఁ బూని సుఖించుఁగాన, అ
ద్దారిని నీవుపోయి పరతత్త్వము నర్థి భజింపు; చిత్తమా!

తే॥ అకట! జనన జరా మృత్యు వికటనక్ర
సహిత కాలాబ్ధి మగ్న మీ జగ మటంచు
నెఱిఁగి, ధర్మప్రవృత్తిమై నెల్లవిడిచి
పరశివుని గొల్వు మిఁక నిరంతరము మనస!

తే॥ జగము విషయంబులెల్ల నశ్వరము లనుచు
బ్రహ్మనిష్ఠానుభూతి శాశ్వత మటంచు
స్థిరమతిఁ దలంచి, మాయఁ ద్యజించి మించి.
పరఁగ సత్యంబును భజించి, బ్రదుకు మనస!

కం॥ మమకారంబు నహంకా
రము సంసారానుబంధరజ్జువులు సుమీ!
యమ నియమాదిక శితదా
త్రముఁజేకొని చిత్తమా! విదారింపు మొగిన్

మ॥ తలిదండ్రుల్ మఱి యాలుబిడ్డలును భ్రాతల్ మిత్రు లీసంసృతిం
బలువేల్మందిని బొందియుంటి విఁక నెవ్వారి న్మదిం గోరి యా
మ్ములికం జెందె దనిత్యమం జెఱిఁగి శంభద్భక్తి సర్వేశు ప
న్నలినద్వంద్వము నాశ్రయించి యతనిన్ ధ్యానింపుమో చిత్తమా

ఉ॥ కర్మముచే జనించు మఱికర్మముచే నభివృద్ధిఁగాంచుఁ దా
గర్మముచే నడంగును జగంబునఁజూడ సమస్తజంతువుల్,
కర్మము మానవావళికి గాదిలిదైవము, గాన, నీవు న
త్కర్మము నూని యీశు నవికారుఁబరున్భజియింపు; చిత్తమా!

చ॥ ఎలమిని వృద్ధిఁజెందు మఱిహీనతకై, కడుఁజేరియుండుఁ దాఁ
గలయిక లేకపోవుటకుఁ, గారణయోగముచే జనించెడుం
బొలియుటకై, సుఖంబులను బొందును దుఃఖములొంద, నెందునుం
దలఁపఁ బదార్థముల్ విను; యథావిధి నీశుభజింపు; చిత్తమా!

చ॥ తరువులఁ బూలుఁబండ్లు సముదారతఁ దోఁచును గాలయుక్తిన
ట్లరవుగఁ గర్మయుక్తి జనియించు నజస్ర సౌముఖ్యదుఃఖముల్,
కరము పురాకృతోద్భవ వికారములం గలఁగుండు జెంద కీ
శ్వరు భజియించి యోగపథసంగతి సంతసమొందు; చిత్తమా!

చ॥ నిజముగ సౌఖ్యదుఃఖము లనిత్యములే కద ! వానిసంగతిం
బ్రజనితమాను మోదమును బంధురశోకము; గాన యీశ్వరున్
భజనమొనర్చి శాంతియుతభావముతోడ, వికారసంతతిం
ద్యజనము సేయఁగోరి తనుఁ దాఁ గను యోగముఁబూను; చిత్తమా

ఉ॥ వింతగ సర్వలోకములు విష్ణునిబొజ్జ నెసంగు నట్టు ల
త్యంత మహింసయందు మఱి యంచిత ధర్మములెల్లనుండు ని
ట్లెంత యెఱింగి భూతదయ యెంతయుఁబూని పురాణదేవు నా
ద్యంతవిహీను నీశ్వరు నహర్నిశము న్భజియింపు; చిత్తమా !

మ॥ పరిహాసంబు నిరీక్షణంబు మఱి సంభాషావిధానంబు సుం
దరి యందుం గడు నిద్యముల్ సుమీ! తదుద్యచ్చారుసౌందర్యవి
స్ఫురితాంగం బది యస్థిమాంసమయమంచున్ సద్వివేకంబునం
బరిశీలించి విరక్తిఁజెంది శివుఁన్ భావింపుమో చిత్తమా !

తే॥ శుక్లమునకు మసం బెన్న సూక్ష్మరూప
మట్లగుట నూర్ధ్వరేతస్కుఁడైనవాఁడు
గాంచుఁ జిద్రూపు నాత్మ యోగంపుసరణిఁ,
దత్పథనిరూఢిఁ బొమ్ము; చిత్తంబ! నీవు

క॥ ధరణిఁ బవిత్రపుబ్రదుకున
నరయ ననూనంబు నక్షయంబు నపారం
బురుతరము నగు సుఖమొదవుఁ,
బరు నీశ్వరుఁ దలఁపు మట్టిపథమున మనసా !

చ॥ అరయ సమస్తభోగముల నంచితరీతిఁ ద్యజించి దేవమూ
సరతరుమూల వాసివయి, నిరుపమవిరక్తి యెసంగఁగా వసుం
ధర మృదుశయ్యఁగా గొని, ఘనంబుగ గోఁచినిబూని, ఘోరసం
సరణవిమోక్షణార్థము ప్రశాంతు నంతున భజింపు; చిత్తమా !

చ॥ ఎలమిని గామభోగముల నెల్లఁ ద్యజింప లభించు సౌఖ్యముం
దలఁపుము, జీర్ణపర్ణఫలతండము నీళ్లను గాలి మెక్కి, మా
నులు పరమాత్ముఁ గొల్చెదర నూనత, వారలువెఱ్ఱివారలే? నీ
చలనపుబుద్ధిమాని స్థిరసౌఖ్యదు నీశు భజింపు; చిత్తమా !

ఉ॥ యోగము నింద్రియప్రజయ హర్షతి మాన్యుతవంబునుం బరి
త్యాగగుణంబుఁ గల్గిన మహాత్ములు, రాగముఁబోలు దుఃఖముం
ద్యాగముఁబోలు సౌఖ్యమును నారయ లేదన నాలకింపవే?
త్యాగపుబుద్ధితోడఁ బరమాత్మ భజించి తరింపు; చిత్తమా !

చ॥ అరయ ననేకరీతుల సమంచితనైఖరి విస్తరిల్లు వి
స్ఫురణపుధర్మవర్గమునఁ బోల్ప నొకండును నిష్ఫలత్వముం
బొరయదు, మోక్షవాంఛ మెయిఁ బూనిన ధర్మము శ్రేష్ఠమండ్రు
తత్సరణి మెలంగి బ్రహ్మపదసంగతిఁజెంది సుఖింపు! చిత్తమా

చ॥ అరయ సమస్తబంధనము లందునుముఖ్యము కామమే సుమీ!
పరఁగఁ దదీయవర్జనపుభావము పెంపుగఁజేసి యాత్మ తా
శరద చయంబువాయఁ గడు సౌరున నెగ్గెడు పూర్ణచంద్రుని
ట్లురవగుఁ గాన దీని మదినూని చరింపుము నీవు; చిత్తమా!

చ॥ భయమొసఁగూర్చు దుర్విషయవర్గము నేర్పున నిగ్రహించి తా
నయమహితంపుజ్ఞానపథమందు మెలంగుట నాత్మశక్తి యెం
తయు నభివృద్ధినొందు, మఱి దానిని బొందినఁ బొందరాని పె
ద్దియుఁ గనరాదు, దానిఁగని దేవు ననంతు భజింపు; చిత్తమా

చ॥ ఘనతరదీక్ష బుద్ధిఁగొని, కామ్యములూడ మనంబు నిల్పి, యు
న్మనమున నింద్రియంబుల సమాంచితయోగనిరూఢి నాఁగి, దుః
ఖనికరమైన దుర్విషయకాండముఁ ద్రోఁచి, సుఖంబునిచ్చు బో
ధనయుత తత్త్వయోగపుఁబథంబున నీవు మెలంగు; చిత్తమా !

చ॥ ఘనులగు సాధుసత్తములఁ గాంచుటఁ బుణ్యమొసంగు, వారిద
ర్శను నఘనాశనంబగుఁ, బ్రశస్తతదీయపురోక్తియు న్విర
క్తిని ఘటియించు, సేవనము దివ్యసుమోక్షపదంబుఁ జూపుఁ, గా
వున నటువంటివారియెడ బుద్ధిఁ ద్రిప్పి మెలంగు; చిత్తమా!

చ॥ అమలము నిత్యమవ్యయమునై తగు మోక్షపదంబులబ్ధికిన్
క్షమయు దమంబు సత్యమును జక్కనినిశ్చయబుద్ధియుం, సాధుసం
గమమునఁ జేసి తత్పుగుణకాండము గల్గును, గాన, సజ్జన
ప్రముఖులసంగతిన్ సతము వర్తిలి దేవుభజింపు; చిత్తమా!

ఉ॥ స్వానుభవప్రసిద్ధి గొనఁబాఱిన బ్రహ్మపదార్థబోధమున్
మానితలీల వెల్గెడు శమంబివి రెండును మోక్షభాగ్యసం
ధాన మొనర్పఁ జాలునని తత్త్వవిదుల్ వచియింతురు; గాన న
వ్వానిని గోరి యీశ్వరు శుభప్రదు నాత్మ భజింపు; చిత్తమా

చ॥ మనమును వాక్కు నెవ్వఁ డసమానదృఢంబగు బుద్ధి రక్షచేఁ
బనుపడఁ జేయు నాతఁడె శుభప్రదబోధ తపంబుఁ ద్యాగముం
దన యఱచేతిలోనఁ గల ధన్యుఁ డటంచు వచింతురు పెద్ద లీ
యనుభవసిద్ధవాక్యముల నాని మెలంగుము; నీవు చిత్తమా!

చ॥ రుజలుడుపంగ నెంచి కడు రూఢిగ రోగి భిషక్ప్రవర్య భే
షజమునకై ప్రవర్తిలెడు చందమునన్ గురుదేవుసేవచే
నిజమును శౌచమున్ శమము నిర్మలశాంతి వహించి, మోహము
ద్యజన మొనర్పఁగోరి తనుఁ దాఁ గను యోగముఁబూను; చిత్తమా

శా॥ ప్రాణంబుల్ మెయి నుండునంతకు మనోవాక్కాయకర్మంబులన్
జ్ఞానవ్యాప్తత తత్త్వబోధన రహస్యస్ఫార సద్గ్రంథసం
తానంబున్ గురుదేవు నీశ్వరు సముద్యద్భక్తిఁ గొండాడి, బ్ర
హ్మానందప్రదయోగ భాగ్యమృతసౌఖ్యం బొందుమో చిత్తమా!

చ॥ అరయ విరక్తి కంటె మఱి యంచిత భాగ్యము లేదు, ఘోరసం
సరణము కంటె లోకమున శత్రువు లేదు, సుబోధకంటె సు
స్థిరుఁడు హితుండు లేఁడు, గురుదేవుని కంటెను దాత లేఁడటం
చురుతరబుద్ధి నమ్మి, శివునుత్తము దేవు భజింపు; చిత్తమా!

చ॥ ఉరుతరతత్త్వచింతనమె యుత్తమమార్గము, శాస్త్రచింతనం
బరయఁగ మధ్యమంబు, మఱియంతకుఁ దక్కువ మంత్రచింతయో
గ్యరహిత తీర్థచింత యధమాధమమందురు వివేకు లిట్టు లీ
సరణి యెఱింగి యోగపథసంగతిఁ దత్త్వముఁ బొందు; చిత్తమా

చ॥ జలమయతీర్థముల్ మఱియు సాను మృదాత్మక చిత్రజనముల్
చెలువుగ స్వీయసంస్కృతి విశేషప్రబంధము లెల్లఁ ద్రెంచి ని
శ్చల మగు మోక్షమిచ్చునని సద్విభుఁ డెవ్వఁడుఁ జెప్పఁ డట్లు సి
చలనప్రబుద్ధిమాని శుభసంయుతు నాత్మ భజింపు; చిత్తమా!

చ॥ అతి భవబంధ దుఃఖపరులై తగు నజ్ఞుల భావనార్థ మీ
ప్రతిమలు కల్పనం బొనరుపం బడియెం గద యంచు యోగి త
ద్గతి విడనాడి యాత్మ నవికారు శివుం గనుఁ గాన, నీవు స
మ్మతి నటువంటి మార్గమున మానితు నీశు భజింపు; చిత్తమా

ఉ॥ సార విహీన సంసరణ సంగత చింతఁ ద్యజించి, తత్త్వని
ష్ఠాగ్ర విచారణంబున శుభప్రదయోగ పథావలంబనో
దార పవిత్ర వస్తుపద దర్శనభాగ్య సమర్థ యోగ్యని
ష్ఠారతిఁ బూని బ్రహ్మము నసంగము నందు సుఖింపు; చిత్తమా!

తే॥ సాధన చతుష్టయం బభ్యసనం బొనర్చి
గురుపదాబ్జాతములఁ గొల్చి గుఱుతు నెఱిఁగి
బంధములఁ ద్రెంచి నిరతంబు బ్రహ్మయోగ
విశ్రుతసుఖంబు నొందు మో వెఱ్ఱిమనస!

మ॥ మమతాహంకృతులం ద్యజించి మతి సమ్యక్సత్త్వనిష్ఠ స్వరో
భ్రమణం బూడ్చి నిరంతరంబును బరబ్రహ్మైక్యసంధాన యో
గమహారూఢపదావలంబ మగు విజ్ఞానంబునుం బూని చి
త్తమహత్తత్త్వసుఖామృతాస్వదన భాగ్యం బొందుమా చిత్తమా

మ॥ సమదృష్టిప్రతిభాఢ్యులైన విబుధుల్ సచ్ఛాస్త్రి జన్మాంతర
నము నెంతేనిఁ బరోక్షమందు గనఁ బ్రాంచత్త్వాన్వితా ప్రక్రము
క మతిన్ సంభవమైన జ్ఞాన మపరోక్షం బందు, గింపన్ ద్విత్రీ
యమునుం జెందది మనంబ! సత్యముగ నిత్యానందముం బొందుమా

తే॥ చెలఁగియుండు గర్భితమయి జీవియందు
యోగ్యదివ్యతత్త్వం బిది యోగపరణి
లభ్య మగు నన్యగతుల ఫలంబు లేదు,
దానఁ జొనుపుము బుద్ధిఁ, జిత్తంబ! నీవు.

క॥ బహిరంతఃప్రకృతి విని
గ్రహించి లోశక్తిఁ బైకిఁ గన్పడఁజేడు నా
రహి దివ్యతత్త్వ మొదవును;
మహత్త్వ మిది యోగ్యమైన మార్గము, మనసా!

క॥ రథము శరీరం బాత్మయె
రథికుఁడు, మన మెన్న నశ్వరాజము, మతి సా
రథి యని చిత్తము! తలఁచి సు
పథమునఁ బరిపూర్ణసిద్ధి వడయుము నిష్ఠన్.

శా॥ చింతల్ వీడి నిరంతరంబు సుఖసంసిద్ధి న్వెలుంగొందఁగా,
నంతర్భాసిత దివ్యతత్త్వమును దావ్యక్తం బొనర్పంగ, న
త్యంతాసక్తిని గర్మ యోగ మహితోద్యద్జ్ఞాన మార్గత్రయిన్
సంతోషంబున సంచరింపు మివియే సన్మార్గముల్; చిత్తమా!

మ॥ అలుకం గాంచియుఁ గొట్టఁగా నడుగఁగా నైనం దొడంగండుఁ, క
న్నులకు న్నిండటఁ బైఁడిఁ బ్రోక యదియుండుంగాక తాఁ బుచ్చికోఁ
డెలమిన్ మేలగునిట్టి నిష్ఠమెయి, సర్వేశుం గరద్వంద్వ మూఁ
దలఁ గీలించి భజించు సజ్జనుఁడు; తన్మార్గంబున నీవు ని
ర్మలసద్బోధముఁ గోరి దేవుఁ బరమాత్మన్ మ్రొక్కు మో చిత్తమా

ఆ॥వె॥ ఎట్టి కాంతనైన నెవుడు రమింపక
ఋతువు నెఱిఁగి స్వీయగృహిణియంద
వ్రతము కలిమి మెలఁగి వర్తించుచును నీవు
శివు ననంతుఁ బరు భజింపు; మనస!

మ॥ తనుసంబంధపుయాత్రకై యశనకృత్యం బద్ధిమైఁ దీర్చి, దా
నిని బూర్ణం బగురీతిఁ గైకొనక, యెందే దుర్విలోలత్వబు
ద్ధిని నప్రాప్తముఁ గోరబోక, శుభవృత్తిన్ బూజనుం బ్రోచి స
జ్జనభావంబునఁ దత్పురాణపురుషున్ ధ్యానింపు మో చిత్తమా!

చ॥ పరుషపుమాటలాడక, వివాదము సేయక, దూషణంబులన్
నెగపక, సత్యయుక్తమగు నీతిఁ ద్యజింపక, ధర్మసంగతిన్
నిరతము సద్వచోనియమనిష్ఠ వహించి, పరేశుఁ గూర్చి సం
సరణమహాబ్ధితారణ విచారణమై భజియింపు; చిత్తమా!

తే॥ సకలభూతంబు లందుఁ బ్రశస్తలీల
నతినిగూఢత వెల్గు బ్రహ్మంబు, దాని
సూక్ష్మదర్శులు దర్శింతురు సూక్ష్మబుద్ధి;
నట్టి బుద్ధిఁ గన్గొనుము, నీయాత్మ; మనస!

శా॥ శ్రీమద్బ్రహ్మజగద్విమర్శన లసచ్చింతావిహీనుండు దాఁ
గామక్రోధవిలోభ మోహయుత దుర్గర్వాత్ముఁడై సంసృతి
వ్యామోహంబున సంచరించు; నిది నీ వాలించి, సత్యార్థవి
ద్యామోదాంచిత యోగ మార్గమున సౌఖ్యం బొందుమో చిత్తమా

మ॥ సరసీజాతదళాంబు బిందునిభ చాంచల్యంబు జీవంబు, దు
స్తరసంసారపయోధి మగ్నజను లజ్ఞానంబునం జూడ నే
రరిఁక న్మందుఁగఁ బొందు దుర్గతిఁ; బరబ్రహ్మైక్యసంధానయో
గరతిం బూని యనిత్యము న్విడిచి సౌఖ్యం బొందుమో చిత్తమా!

మ॥ సతి తానెవ్వతె? పుత్రుఁ డెవ్వఁ? డిఁక నీ సంసారబంధంబు చి
త్రితమం బెట్లు ఘటిల్లె? నీ వెవఁడ? వెద్దారిం బ్రవేశించినా?
వతిసూక్ష్మార్థము లివ్విఁ నీ వెఱిఁగి, దుర్వ్యామోహము న్విడి, శా
శ్వత విజ్ఞాన సుయోగమార్గమునఁ దత్త్వంబొందు మో చిత్తమా

చ॥ అరయఁగ బాల్య మాటలను, యౌవన మంగనలందుఁ బిమ్మటన్
జర పొదువంగ సంసృతి విచారమునం గడు భ్రాంతియుక్తుఁడై
పురుషుఁడు సంచరించు; నటు పోవక నీ విఁక బ్రహ్మచింతనా
పరమగు యోగమూని భవబంధముఁ ద్రెంపి సుఖింపు; చిత్తమా

మ ధన మార్జించుచు నున్నయంతవఱకున్ దారాత్మజాతాది బం
ధు నికాయం బనురక్తిఁ జూపు; మఱి వృద్ధుండైన నిర్భాగ్యునిం
గని జీవచ్ఛవ మంచు నెవ్వరును బ్రశ్నం జేయ రీక్షింప రి
ట్టి నికృష్టంబగు వృత్తివీడి పరమేష్ఠిం గొల్వుమో చిత్తమా !

చ॥ వినుము, ధనార్జనంపుఁ దృష వీడి, సుబుద్ధి వితృష్ణ నూను; మ
త్యనుపమ పూర్వకర్మ సముపాత్తధనంబు గ్రహించి మానసం
బునఁ బరితోష మొందుచుఁ బ్రబుద్ధవినిర్మల భక్తిమై నిరం
జనుఁ బరమాత్ము నవ్యయుఁ బ్రశాంతమతి న్భజియింపు; చిత్తమా

చ॥ అరయు మశాశ్వతంబయిన యర్థ మనర్థమటంచు, దాన బం
ధురమగు సౌఖ్యమించుకయుఁ దోఁపదు, కావున దానివీడి సు
స్థిర వరతత్త్వయోగమున దివ్య మహత్తర నిత్యసౌఖ్య ము
ద్ధురగతిఁ బొంద, దేవు శుభదుం బరునీశు భజింపు; చిత్తమా!

మ: ధనకాంతాదులయందు నల్లుకొను చింతావల్లి వైరాగ్యభా
వనితా ఖాంచదునారదాత్రిమున శుంభల్లీల ఖండించి, స
జ్జన గోష్ఠీస్థవసంగతిన్ భవసముద్రిం బద్ధిమై దాఁటి, త
త్త్వ నిసర్గంబగు సౌఖ్యమొందఁ బరుసిన్ భావింపు మోచిత్తమా

ఉ: దానము లెన్నియిచ్చిన, వ్రతంబుల నెన్నియొనర్చినన్, నదీ
స్నానము లెన్ని చేసినఁ, బ్రశస్తతరంబగు తత్త్వయోగసం
ధాన మెఱుంగకున్న యెడఁ దా భవమందు మునుంగు దేహి; యి
ద్దాని నెఱింగి నీవు పరతత్త్వము సద్ధి భజింపు; చిత్తమా!

ఉ: పుట్టియుఁ జచ్చియున్ మఱలఁ బుట్టక తప్పదు, దుస్తరంబు నై
నట్టి భవాబ్ధి దాఁటఁగ సమర్థుఁడె నూ మతిమెట్టివాఁడు; నీ
విట్టి మహాంబురాశిఁ దరియింపఁగ బ్రహ్మపదైక్యసౌఖ్య సం
ఘట్టన యోగనిష్ఠ నవికారు శివు న్భజియింపు; చిత్తమా!

చ: వినుము జగంబు సర్వమును విష్ణుమయంబనియెంచి, నీవు నే
ననియెడి భేదభావము రవంతయులేక ప్రశాంతబుద్ధివై
ఘనతర యోగమార్గమునఁ గారణకారణు నాత్మమూలు న
త్యనుపమ తేజు నీశ్వరు నహర్నిశము న్భజియింపు; చిత్తమా!

మ: అరిషడ్వర్గ సమాశ్రయంబు సకలాపాయంబులం గూర్చు, దు
స్తరసంసారపయోనిధిం గడచి మోక్షం బంద నూహించు ధీ
వరుఁ డియ్యాఱిటిఁ బాయఁగావలయు, నీ భావంబు గుర్తించి త
త్పరమాత్మున్ భజియింపు వెఱ్ఱిమనసా! బ్రహ్మైక్యసంధానతన్

ఉ: భారము పేరిమిం బ్లవము వార్ధిఁ దరింపఁగ లేనిభంగి దు
ర్వారమనోభవప్రథితశక్తిఁ జరించెడి జీవుఁడెన్న సం
సార మహాబ్ధిదాఁటఁగ నశక్తుఁ డటందురు పెద్ద, లీ వచ
స్సారము గుర్తెఱింగి శుభసంగతు నీశు భజింపు; చిత్తమా!

ఉ॥ ఆరయ మే లసంగము, సముంచితబోధనమే సుమీ మహో
దార శుభప్రసిద్ధగతి, తాపసవృత్తియె యోగ్యకృత్య మీ
తీరున గుర్తెఱింగి జగదీశు భజించుట వేదవాక్యత
త్త్వోరు మనోజ్ఞబోధ మదినూనుట సుమ్మిదినమ్ము; చిత్తమా!

ఉ॥ జ్ఞానమె దృష్టి మానిసికిఁ, గావున నేత్రవిహీనువగ్త్వ
ఖ్యానము లట్ల సుమ్ము పరతత్త్వవివేక విహీన వృత్తు, లి
ద్దాని నెఱింగి వేగమ యుదారసుఖాస్పదమైన తత్త్వవి
జ్ఞానముఁ గోరి యీశ్వరు నజస్రము భక్తి భజింపు; చిత్తమా!

మ॥ భవదుఃఖైకవినాశకారణ మహాప్రజ్ఞాధి రూఢుండవు దు
ర్భవ విక్లేశ నిమగ్నచిత్తుల ధరాధ్రిస్థాన ముందున్న వాఁ
డవని స్వర్తులు వారిఁ జూచునటు లొయ్యం జూచుఁగాఁబట్టి యా
త్మవివేకంబున జ్ఞానమొందు మిఁక నుద్యద్దీక్షమైఁ జిత్తమా!

చ॥ కనుఁగొన 'బ్రహ్మసత్యము, జగంబిది మిథ్య' యటంద్రు వేత్తలీ
యనృతజగత్ప్రసక్తి విడనాడి ఋతస్థితి వెల్గు యోగసం
జనిత సుఖామృతాస్వదన సౌఖ్యవశస్థితిఁ బొంద శుద్ధబో
ధనయుత యోగమార్గమున ధన్యతఁ గాంచుము, నీవు; చిత్తమా

చ॥ కలనొకరుండు వ్యాఘ్రమును గన్గొని నిద్దురలేచి చూచుచోఁ
గలయును వ్యాఘ్రముం దలఁపఁగల్లగఁదోఁచు విధంబెసూ జగ
ద్వీఁపనమంచు బ్రహ్మపదవేత్తలు పల్కుదు రట్టిలోకసం
కలితపు దృశ్యము న్విడిచి, కాంచుము బ్రహ్మము నాత్మఁ; జిత్తమా

క॥ 'యా - మా - సా - మాయా' యని
ఆ మాయను దామసీగుణాత్మిక యని స
ద్గీమహితులు వాక్రుచ్చెద
రీ మాటల నమ్మి పరు భజింపుము; మ:సా!

చ॥ కర మలరారు సత్త్వము సుఖప్రదమై, బహుఘోరదుఃఖ బం
ధురము రజస్సు, మందగుణతుందిలమెన్నఁ దమస్సు, గాన ను
ద్ధురత సమత్వమూఁది యిటుతోఁచు నవస్థలఁ జిక్కకుండు మే
యరయఁగ మాయపోక; యిది యాత్మలగించి చరింపు; చిత్తమా

మ॥ వినుమీ కేవల సత్త్వయోగమును శీలించి బూని వర్తింపఁ గ్రొ
న్నన నీరాజసతామసంబులను దా నాశంబుఁగావించి త
త్త్వ నిగూఢార్థ వివేక భావన మహాభాగ్యంబు సంధించుఁ గా
వునఁ దన్మార్గము నంటియుండు మిఁక సద్బోధార్థివై; చిత్తమా

తే॥ కేవలాద్వయానంద సంభావనీయ
తత్త్వ మర్థించి యెల్లబంధముల నెడసి
స్వస్వరూపైక్యసంధాన సరణి యందు
శ్రీకరు నజస్రు నాత్మ దర్శింపు; మనస !

సీ॥ ధర్మమార్గప్రవర్తన మర్థిఁ బాటించి
సత్యబద్ధాత్మను సరణి మెలఁగి
తనయట్ల సఖిలభూతంబుల నీక్షించి
కేవల సత్త్వచికీర్ష నెనసి
నిరతజాగ్రదుద్యోగ నిశ్చలమతిఁ బూని
సంతోషయుక్త ప్రశాంతి నెలసి
ప్రకృతియందును మాతృభావంబు నెలకొల్పి
బ్రహ్మమందును పితృభావమూని

తే॥ ద్వంద్వరహిత పరిశుద్ధభావమున సతము
గర్మఫలమెందుఁగోరక, గాఢతర వి
రాగబుద్ధి బెరసి రాజయోగవగుము;
వేఱుగతు లెల్ల విడిచి యో వెఱ్ఱిమనస !

శా॥ స్త్రీత్యాగంబెసుమీ జగత్త్ర్యజనమై చెల్వొందు యోజింప, లో
కత్యాగం బొనరించి బ్రహ్మమయుఁడై కాన్పించు నన్నట్టి యా
సత్యార్థంబు గ్రహించి తత్పరమతిన్ జ్ఞానప్రబోద్దీపనా
న్నత్యంబంది భజింపు వెఱ్ఱిమనసా! నానాస్వరూపున్ శివున్.

సీ॥ సత్యంబె మాతఁగ, జ్ఞానంబె తండ్రిఁగఁ,
బ్రథితంపు ధర్మమే భ్రాతగాఁగ,
శాంతియే పత్నిఁగా, క్షమయె పుత్రుండుఁగా,
దయయె ప్రేమంపు మిత్రుంబుఁ గాఁగ
భావించి, సంసారబంధ మెల్లనుబాసి,
వైరాగ్యమున గురువరుని జేరి,
సగుణ పూర్వక మంత్ర సంయోగ మగు సద్గు
ణధ్యానయోగ సంధాన మెఱిఁగి,

తే॥ బ్రహ్మమే నీవు, నీవసూ బ్రహ్మమనుచు,
నతని దయకల్మి స్వానుభవాతినిష్ఠ
నరసి, తత్సౌఖ్య మెల్లప్పు డనుభవింపు;
వేఱుగతువెల్లవిడిచి యో వెఱ్ఱిమనస!

ఉ॥ త్యాగము చూడ నొక్కనెలవై తగు, నింద్రియ నిర్జయత్వసం
యోగము యుత్తరంబు, మఱియూర్ధ్వము దానికి యోగ్యమైనమూ
దాగము మివ్వెసూ భవవిదారణ శీలికి గమ్యభూము లి
ట్లీ గతిఁ దప్పకుండఁ బరమేశు శివున్భజియింపు; చిత్తమా!

శా॥ సంతోషామృత సారపానసుఖిత స్వాంతుండు చూడంగఁ దాఁ
గాంతారంబుననైన నింకను నిజాగారంబునందైన నొ
క్కంతం జింత మనంబునం దిడక యక్షోభ్యాత్ముఁడై యుండు; న
చ్ఛాంతినొక్కదమఁ మీఱు నీశ్వరుఁబరున్ ధ్యానింపు మో చిత్తమా

ఉ॥ తొమ్మిది ద్వారము ల్గలుగు తోరపు పుణ్యపురంబునందు స
త్త్వమ్మగు బుద్ధియే తలఁప సంచిత దీపముగా నచింత్యత
త్త్వమ్మున జ్ఞాతయై వెలుఁగువానిఁ బరాత్పరు సర్వసాక్షి ని
ష్కామ్యగు భక్తి పెంపున వికారము లేద భజింపు; చిత్తమా !

చ॥ కలయఁగ నెల్ల దేహమును, గాంచెడి కన్నులు, విన్న వీనులన్
దలఁచు మనంబు నింక వివిధంబగు నింద్రియవర్గమౌచు, ని
ర్మలునిగ, నిర్వికారుఁగ నమాయకుఁగా, సకలైకసాక్షిఁగా,
వెలుఁగు పరాత్పరున్ సతమభిన్నమతిన్ భజియింపు; చిత్తమా

చ॥ కరము ఫలంబుఁగోరకయె కర్మమొనర్చుచు దాని సంచిత
స్ఫురదురుబోధనాగ్ని వడి బూదిగఁజేయుచు నెల్లవేళ ద్వం
ద్వరహిత శుద్ధభావమునఁ దత్త్వవివేకులు యోగదృష్టిచే
దరిసెనముంబొనర్చు పరతత్త్వము నర్థి భజింపు; చిత్తమా !

శా॥ బోధాంభోనిధి మధ్యమందలరు సమ్మోదాఖ్య సౌధంబులో
సాధీయఃక్రియనాడుకన్యక శిరస్స్థానంబునన్వెల్గు స
ద్బోధజ్యోతిరుపేతరత్నముఁ గొనన్ బుద్ధిం దలంపూని నీ
యాధివ్యాధులడంగ యోగమును నభ్యాసింపుమో చిత్తమా !

శా॥ లోచూపున్ వెలిచూపునేకముగ నీలోనీవు దర్శించుచుం
బ్రాచీనంబగు వేదసూత్రముల సంభావించి, దుర్వాంఛలం
గ్రాఁచంజేసియు సచ్చిదైక్యపథయోగంబందు వర్తించి ధీ
ప్రాచుర్యంబగు మోక్షమందుటయె సద్భాగ్యంబుసూ చిత్తమా!

మ॥ మమతంగాదె యనేకజన్మములు సంప్రాప్తించె, నానాభవ
భ్రమణత్వంబుఁదోలంగ జేయగ మమత్త్వవ్యాప్తి వీడాడు; మ
త్యమలంబా నిజరూపమొందుటకు బ్రహ్మానందసంధాన యో
గము నభ్యాసమొనర్పు, వెఱ్ఱిమనసా! కళ్యాణశీలంబునన్.

సీ॥ అప్రమాదమున భయంబు, క్షమాయుక్తిఁ
గ్రోధంబు, సత్యంపుబోధ నిద్ర,
స్వల్పభోజనమున శ్వాసంబు, సంకల్ప
వర్జనమునఁ గామభావనంబు,
నెంతయు విపుల ప్రశాంత విజ్ఞాన సం
గతి కల్మి రూపఱఁగాఁ బొనర్చి,
యమ నియ మాసన నాద్యష్టాంగ యోగ సం
కలన నీ ప్రకృతి రోగంబుఁ బాసి,

బట్టబయలౌచు వెలిఁగెడు బ్రహ్మమందు
నీవ నే నను నైక్యంపు టెఱుక నెనసి
యనితర ప్రాప్యత సౌఖ్య మనుభవింపు;
వేఱుగతులెల్ల విడిచి యో చిత్తమనస !

తే॥ ప్రణవతత్త్వంబె దృశ్యప్రపంచ మనుచు
నిశ్చయానుభవజ్ఞాన నియతి మీఱ
సంతతాభేద భావ ప్రశాంతబుద్ధి
విపుల భవబంధ మెడపుమో చిత్తమనస !

శా॥ ఎందే నిర్విషయా ప్రలబ్ధ మగు నా యింపే పరబ్రహ్మ 'మా
నందో బ్రహ్మ' యటన్న ప్రాఁబలుకు నంతర్దృష్టిఁ దర్కించి, ని
ష్పందప్రక్రియ బ్రహ్మతత్త్వపద శశ్వద్యోగ సంభావితా
నందోద్యత్సుధఁ గ్రోలి ధన్యతమపంథ న్బొందుమో చిత్తమా!

మ॥ ఒకటేఁబోని జయించి, రెంటినొగి లక్ష్యోత్కృష్టతం జేర్చి, మూ
టికి నాల్గింట మలంచి, యేనిఁటిని బల్ శీవి స్వదారించి, పై
నిఁక షడ్వస్తుల గుర్తెఱింగి మఱి యొంతే నిష్ఠమై నేడిఁటిం
బ్రకటస్ఫూర్తిఁ ద్యజించు పూరుషుఁడె సద్బ్రహ్మజ్ఞుఁడౌఁ;
చిత్తమా !

ఉ॥ శక్యముగాని యన్యపథసంగతు లేమిటికిన్ ? చతుర్మహా
వాక్యవిచారణంబును శుభస్థిరబుద్ధి నొనర్చి మేలిమా
ణిక్యమువంటి జ్ఞాన పథనిష్ఠ వహించి నిరంతరంబు బ్ర
హ్మైక్యపదంబు నొంది జననార్తిఁ ద్యజించి సుఖింపు; చిత్తమా

శా॥ స్ఫీతంబౌ జగమందు నాత్మయయి, తా జీవాత్మ నెంతేనియుం
జైతన్యంబయి, నాదసంజనిత శశ్వన్మోదమై యెందు న
ద్వైతఖ్యాతి వెలుంగుచుండెడి పరబ్రహ్మంబు నశ్రాంతముం
జేతోవీధి భజింపు మో మనన ! సుశ్రేయోర్థ సంలబ్ధికిన్

చ॥ తలఁపఁగ మాయరూపమగు తత్త్వము లిర్వదియేనువీడి పై
వెలుఁగు ప్రశస్తతత్త్వమున విశ్రుతయోగనిరూఢనిష్ఠచే
నెలమిఁ దదైక్యమొంది, భవమెల్లఁద్యజించి, యదార్థనిత్య సౌ
ఖ్యలలిత సాంఖ్యవేత్తృతఁ బ్రకాశముఁజెందుము నీవు; చిత్తమా!

శా॥ చైతన్యంబు నెఱింగి యోగపథరక్షన్ రాకపోకల్ శుభ
ఖ్యాతింగాంచి యహర్నిశంబు మఱి సోఽహంభావ నిధ్యాన ని
ష్ఠా తాత్పర్యమున న్మెలంగుటయె శశ్వత్త్యాగకంబందు రీ
రీతిన్ స్ఫీతమతిం బ్రవర్తిలుము, సుశ్రేయోర్థివై చిత్తమా !

ఉ॥ మే లొనఁగూర్పలేనిదగు మిథ్యను బుచ్చక, యేకమాత్రవుం
గాలమునైనఁగాని వృథగాఁ జననీయక, బ్రహ్మనిష్ఠలో
లాలితలీల షోడశకళాపరిపూర్ణమునందు నైక్యసం
శీలనశక్తి నుండుట సుమీ యమనస్కము, నమ్ము; చిత్తమా

చ॥ నలువుగ నెన్మిదంగములు, నాల్గుపదంబులు, మూఁడుస్థానముల్
చెలువుగఁ బంచదైవములఁ జెన్నగు తత్ప్రణవస్వరూపమున్
వలలిత నిత్య యోగపథసంగతిఁ గాంచెడువాఁడు వేత్త, యి
ప్పలుకుల నాలకించి యటువంటి పదంబునుగాంచు; చిత్తమా !

తే॥ ప్రణవమె ధనుస్సు, మఱి పరబ్రహ్మ మదియు
లక్ష్యమని యప్రమత్తలీలమెయిఁ దెలిసి,
యమ్మువలె నాత్మ తన్మయమై వెలుఁగఁ
దగిన సాధనఁ బూను; చిత్తమ ! సతంబు.

తే॥ అలరును శరీర మనెడు దేవళమునందు
జీవుఁడనెడి సనాతనదేవుఁడాతఁ
డపహృతాజ్ఞానియై సోఽహమని జపించుఁ
దత్పదైక్యంబుఁ గనుము ! చిత్తంబ ! నీవు.

సీ॥ హంస జీవుఁ డతండు సోఽహమైయున్న జీ
వన్ముక్తివడసి కైవల్యమొందు;
నరయ హకారంబు గురుదేవురూపంబు,
పూర్ణబింబమువె జీవమూర్తి సుమ్ము,
మఱి సకారంబు సంసరణంబని యెఱుంగు,
మీఁ సంసృతికి నీకు నెఃసియున్న
బంధంబుఁ ద్రెంచి శుంభన్నిజరూపంబు
సంధించి గురుఁడు మోక్షంబుఁ గూర్చు;

తే॥ గురుని బరమాత్ముఁడనినమ్ము గుఱుతుమీఱఁ;
దా స్వతంత్రుఁడు జీవుఁ డతంత్రుఁడగుట
జ్ఞానసంపదఁ దెలిసి యోగంబుఁ బూను;
వేఱుగతులెల్ల విడిచి యో వెఱ్ఱిమనస !

ఉ॥ సోఽహమటంచు నుంబలుకు హంస, తదర్థమెఱింగినన్ సమ
స్తేహలు మాని తానె మఱి చిత్తు సత్తయియున్న యర్థమై
దేహమునందు వెల్గుట మతించి తదైక్యము నొందుఁ; దత్సా
రోహణముం బొనర్చి ఋతరూఢసుఖంబు గ్రహింపు; చిత్తమా !

శా॥ ఓంకారంబె, యనుత్తమంపుపదమై యొప్పారు బ్రహ్మంబుఁ గా
శంకాతంకములేకనమ్మ; మిఁక నిష్ఠాయుక్తిఁ దద్ధ్యానవుం
బొంకంబూని, తదర్థభావనముచం బూర్ణప్రమోదార్హ్వా ని
స్సంకల్పస్థితి నీవునీవయగుచున్ జానొందుమో చిత్తమా!

క॥ ఈ కృతి నెవ్వరు విన్నన్
బ్రాకటమతినై లిఖించినన్ జదివిన గౌ
రీ కాంతుఁడు వారికి సు
శ్రీకరముగు జ్ఞానమిచ్చుఁ గృపమీఱంగన్.

సీ॥ శ్రీ మాడుగుల కులక్షీరవారాశి శ
రత్పూర్ణ కల్హార రమణుఁడనఁగ
వఱలు ధీనిధి వీరభద్రసీతారామ
రాట్కవీశ్వరునకుఁ బ్రథితపుణ్య
సన్యాసమాభిద సాధ్వీలలామకుఁ
బ్రథమ పుత్రుండనై పరఁగినట్టి
విబుధవిధేయుండ వేంకట సూర్యప్ర
సాదరా డభిధేయ సంగతుండఁ

సత్త్వవిజ్ఞాని సేవా విధాన పరుఁడ
సద్విషయ సద్గుణాప్తిచే సత్ప్రథంబుఁ
బొందు రహి నిట్లు చిత్తప్రబోధ మనెడి
పేరఁ గృతిఁ జెప్పఁగంటిఁ గామారికరుణ.

ఆశ్వాసాంతము

సీ॥ శ్రీభాగ్యవిభవప్రసిద్ధ మంత్రిని లస
ద్వంశాబ్ధి కార్తికీ తారకేంద్ర !

సత్యక్షమాధర్మ శాంత్యహింసానేక
రాజితసద్గుణ రత్నసాంద్ర !
అన్నపూర్ణా జగ్గమాంబాబ్జ నేత్రాని
రూఢమానస నీరరుడ్దినేంద్ర !
కీర్తిప్రభాతిరస్కృత సౌరరాజము
దేభ తుషార మహీధరేంద్ర !

విమల విజ్ఞాన వైభవ విహితతంద్రి !
ప్రథిత పూజాపరితుష్ట మౌళి ధృతచంద్ర !
భవ్యతర భావ ముదిత విపశ్చిదింద్ర !
పుణ్య సత్యనారాయణ బుధగణేంద్ర !

శా॥ శ్రీకైలాసనగేంద్రవాస చరణాశ్లిష్టాత్మ పంకేరుహా !
శ్రీకృద్భవ్యతరైకదానగుణ ధిక్కృత్కల్పకాక్షోరుహా !
శ్రీకళ్యాణ మతీభ్యనైజ హితరాడ్ద్రుత్పుష్ప పద్మప్రభా !
శ్రీకారుణ్య కటాక్ష వీక్షణ సుధాసిక్తోరు విద్వద్విభా !

క॥ శ్రీ మన్మంత్రిని వంశాం
భోమ న్నీహారధామ ! పుణ్యలలామా !
కామ ముఖాంత శ్శత్రు
స్తోమ నిరాకృతి సమర్థ శుంభద్ధీమా !

ఉ॥ శ్రీయుతసుప్రసిద్ధ కవిశిష్టజనైక విధేయ ! సత్యనా
రాయణ నామధేయ ! సకలార్థ్యభితుష్టి సమర్థదాన రా
ధేయ ! మనోజ్ఞభావన సుధీగుణ సన్నుతిపాత్ర సద్గుణా
దాయ ! యజస్రవైదిక విధాన సముచ్చిత ఘాతనాయకా !

సంపూర్ణము .

శ్రీ ప్రసాదరాయ కవి

— వంశావళి —

శా॥ గౌరీశర్వుల పెండ్లిఁ జూచుటకు వేడ్కన్ సర్వసౌరాళి నీ
హారాద్రిస్థలిఁ జేర దద్దిశను వ్రేఁగై భూమి యుంగ్రుంగఁగ, నే
ధీరోత్తంసుఁ డుమేశునాజ్ఞ యమరాడ్దిగ్భూమికిం జేరి యా
య్యారాటంబును మాన్పె, నా ఘనుఁ డగస్త్యాఖ్యుండు సామాన్యుఁడే ?

మ॥ స్మరసంహారియుఁ గేశవాబ్జజ శచీజాన్యాది బృందారకో
త్కరమున్ పారిషదుల్ మునీంద్రు లొకవంక జేర వ్రేఁగైన య
ధరఁ దానొక్కఁడె యొక్కచక్కి నతులోత్సాహంబుతో నిల్చినన్
సరియయ్యెన్, సరివానికింక నొకనిన్ వ్రాఁకుద్రవ్వఁగావచ్చునే !

ఉ॥ మేరునగంబుతోఁ బెనఁగి మిన్నులు ముట్టుచు సూర్యచంద్ర సం
చారములాపి, లోకములఁ జాల వెతన్గలిగించు వింధ్య న
య్యారె ! నిమేషమాత్రన వదానతుగా నొనరించి మించె నా
కారుణికాగ్రగణ్యుఁడు జగన్నుతిపాత్రుఁడుగాఁడె నిత్యమున్ ?

శా॥ వాతాపీల్వలగర్వభంజనుడు శర్వాణీశపాదాంబుజ
ధ్యాతేందిందిర మింద్రముఖ్యసుర సంఘార్చితుం డాశ్రిత
వ్రాతాభీష్టద పంచవర్ణమను కీర శ్రేష్ఠవాసాయిత
స్ఫీతస్వీయమనోబ్జపంజరుఁడు, సంసేవ్యుండు ధీరాళికిన్.

శా॥ ఆదివ్యర్షివరేణ్యగోత్రము సముద్యద్దీప్తిఁ గావింప, న
య్యాదోరాశిని రత్నసంచయము, నీహారాద్రియందోషధుల్,
ప్రాదుర్భావము నొందు చందమున, సౌరాష్ట్ర ద్విజశ్రేణిలో
శ్రీ దైవార జనించినారు గిరిశాంఘ్రిద్వంద్వసేవారతుల్.

క॥ ఇల మాడ్గుల వారన వా
రల శ్రీశాకుల్య మండలాంతర్గతమై
కలుములగీ మనఁ దగు బొం
తలకోడూరున వసింత్రు ధర్మాత్ములై.

ఉ॥ ధీరులు పండితోత్తములు దివ్యగుణాకరు లద్ధిలోకమం
దారు లుదారు లిద్ధకవితా రమణీరమణీయ చిత్తసం
చారులు చారువాగ్ధృత రసజ్ఞులు ప్రాజ్ఞులు శ్రీ తిలా ద్రవిణా
దారులు మాడ్గులాన్వయులు తత్సము లీ భువిఁ గల్గ రెవ్వరున్.

శా॥ స్వారాష్ట్రద్విజనామశోభిత మహింసాసత్య[illegible] చ ప్రీతి
స్ఫారూఢంబగు పట్టుశాలికుల మొంచంగాఁ [illegible] బం
గారం బిష్టసుగంధబంధురమునై కన్పట్టినట్లొప్పు న
య్యార్యే! మాడ్గుల వంశ మంకలితమై సాఫల్య [illegible]న్.

క॥ ఆ మాడ్గులాన్వయమున మ
హామహుఁ డొకఁ డుద్భవించె నార్యాహ్లాదమౌ
శ్యామల పద పంకజ సే
వా మానితగుణుఁడు విజయబాలయ నాఁగన్.

సీ॥ సంతత సర్వజ్ఞ సహవాస యోగ్య వి
భ్రాజిత శీలుఁ డీ రాజరాజ
కుచ్చిత కవి శిష్యకోటి సంస్తంభితో
దాత్తాఖ్యుఁ డీ పురుషోత్తముండు
గురువరానుజ్ఞానుసరణాప్రమోదితో
ద్వృత్తాత్ముఁ డీ విబుధేశ్వరుండు
పరివితత భాషాప్రపంచ నిర్మాణాన
ప్రారంభుఁ డీ చతురాననుండు

తే॥ సత్సమూహావ నాత్తయశః ప్రకాశుఁ
డీ కళానిధి యనుచుఁ ద న్నెల్లజనులుఁ
బొగడ నెగడొందె నగణితామోఘ మధుర
సదయ మృదులభాషి విజయబాలయ మనీషి.

మ॥ కవిలోకంబితఁ డిద్ధకావ్యఘట నాఖండప్రభావుండటం
చు విశేషంబుగఁ బ్రస్తుతుల్సలుప నీ సూరివ్రజశ్రేష్ఠుఁడున్
సవినోదస్థితిఁగూర్చె శ్రీ శివపురాణంబున్ శివస్తోత్రమా
ర్గవరంబౌ శతకంబు మంజుల పదార్థప్రౌఢ భావంబులన్.

శా॥ ఆ పాండిత్యనిధానుసోదరుఁడు సమ్యగ్వర్తనుం డీశ్వర
శ్రీపాదప్రవణాంతరంగుఁ డఖిలార్థివ్రాత సంరక్షణ
వ్యాపారుం డనఘుం డనన్యతర విద్యారాజతుం డంచితా
లాపప్రస్తవనీయుఁడైన కులాలంకారుఁ డిమ్మేదినిన్.

ఉ॥ శ్రీయుతమూర్తియాతఁడు విశిష్టతరంబగు సప్తసంతతుల్
పాయక భూమినిల్పెనని పల్కుచునుండు సహస్రజిహ్వలన్
కో యని వాని కీర్తిసుమకోమలి, నేటికి నా విచిత్ర రా
మాయణ కావ్యతన్విని సమంచితవైఖరిఁగూడి ప్రేముడిన్.

క॥ ఘనుఁడైన విజయబాలయ
యనుకూలప్రియచరిత్ర యగు రామాంబా
తనుమధ్యయందుఁ బొందెను
ననఘాచారుం గుమారు నమలాకారున్.

క॥ ఆ యనఘుఁడు చారుగుణగణ
శ్రీయుతుఁడై వీరభద్ర సీతారామా
రాయాభిధుఁడై సజ్జన
గేయుండై సాటిలేని కీర్తి గడించెన్.

మ॥ జననీభవ్యపతివ్రతాత్వఫలమో చర్చింప ధన్యాత్ముఁడౌ
జనకుం డార్జనసేయు పూర్వజననాంచత్పుణ్యమో నాఁగ న
య్యనఘాత్ముండు సమస్తవిద్యలను బాల్యంబాదిగా నేర్చి తా
ఘనసాహిత్య కవిత్వ తత్త్వములఁ బ్రఖ్యాంగాంచె నుద్యద్గతిన్.

ఉ॥ నీతికిఠావు, సూనృతము నిల్కడ, శాంతపుదీవి, సర్వవి
ద్యాతతి కాలయంబుఁ, బ్రియువాన్విత సత్కవితా సతీ కటా
క్షాతత వీక్షణాళికి గృహంబు, సుహృజ్జనమైత్రికిక్క, ప్రి
స్ఫీత మహేశభక్తికి నివేశము, తద్ఘనుఁడెన్న నల్పుఁడే!

మ॥ వరసాహిత్యకళాకలాపుఁడయి శాన్వద్దానధౌరేయుఁడై
నిరవద్యామిత సత్ప్రబంధరచనా స్వీతస్థిరప్రజ్ఞుఁడై
గిరిశారాధనతత్పరుండయి సదాంగీకృతస్సుహృద్బంధుఁడై
ధరఁ జెల్వొందె సమందకీర్తి సితఁడేతన్మాత్రుఁడే చెప్పఁగన్

క॥ వరసఫణితి "గీతాద్య
క్షర నిర్మితనామ తారకావళి" కృతిఁ దా
విరచించి తండ్రి కంకిత
మురుభక్తి నొనర్చి కీర్తి నుర్వినెసంగెన్.

చ॥ ఉరుతరసాహితీగరిమ నుగ్రకుమార చరిత్రమాది భా
సురతర సత్ప్రబంధములు నూరిజనుల్వినుతింపఁజెప్పియా
వెరవరి నైజసంఘు మభివృద్ధినొసర్పఁగఁ "బట్టుశాలి" యన్
వరమగు పత్రిక న్నిలిపి వారని సేవ నొనర్చె జాతికిన్.

క॥ శృంగార తిలక నామము
రంగారెడి కావ్యకన్య రాజితగుణ కి
త్ర్యంగనకున్ బాసటగాఁ
బొంగుచు నాతండు గొనియె బుధనుతసరణిన్.

మ॥ ధర మర్త్యుండయి పుట్టినందులకు సత్సాంగత్యమున్ భక్తియున్
స్థిరమౌ దానగుణంబు బంధుహితమున్ శ్రీశంభు సంసేవయున్
కర మార్జించుట యోగ్య; మే నరుఁడు హృత్కంజాతమందింతనీ
పరమార్థంబులనిల్పఁ డాతనిఁగనం బాపంబు చేకూరదే ?

చ॥ నరునకు విద్య, విద్యకుఁ గనవ్వినయంబు, నయప్రవృత్తికిన్
పరమబుధేంద్రసంగతియు బాగుగదానికి దానధర్మముల్
కరము విభూషణంబులయి గ్రాలుచు నాతని నిందునందు సు
స్థిరతర భోగభాగ్యములఁ జేకుఱఁజేయు యదార్థ మింతయున్.

చ॥ వరగుణుఁడైన యా విజయబాలయ పుత్రకుఁ జెప్పి చెప్పనీ
ధరణి నొకండు లేఁడు, విదితంబుగ నేత దమోఘ సద్గుణో
త్కరములు మూర్తిమంతమయి గన్పడె నాఁగ సుహృజ్జనౌఘ హృ
త్సరసిజసంచయంబులకు సంతసమున్గలిగించు నిత్యమున్.

మ॥ కృతులెన్నేని రచించి పండితజను ల్గీర్తింపఁగా భాష క
వ్రితిమానోద్వ్యలధీ విధానమున సేవంజేయు శ్రీకాళ దాఁ
గృతులెన్నేనియుఁబొంది సత్కవుల కర్థిఁ జేసె నాపుష్పవ
త్స్థితమౌ షోడశదానముల్ ఘన యశశ్శ్రీనిల్పఁ గల్పాంతమున్.

తే॥ కలివరుఁడుఁ బండితుండుఁ ద్యాగప్రసిద్ధుఁ
డైన యీ పుణ్యశీలున కలరు మేల్మి
బంగరున రంగుగ నమర్చు వజ్రమట్లు
నలువ జేకూర్చి మించె సన్యాసమాంబ.

శా॥ చేతోవృత్తి నిరంతరంబును పతిశ్రీపాద సంసేవనా
స్వీతంబై చెలువొంద, బాంధవజను ల్వేనోళ్లఁగీర్తింప సం
ప్రీతిం బెట్టుచు నీప్సితాన్నముల నర్థివ్రాతముంబెంచుచున్
పాతివ్రత్యనిధానయై మెలఁగు న ప్పుణ్యాత్మ నిష్పంకయై.

మ॥ దినమూ పుణ్యవతీలలామ భగవద్గీతాది వేదాంత శా
స్త్ర నికాయంబుఁ బఠించుచున్ వికసితస్వాంతాబ్జయై మానసీ
య నితాంతామృత సౌఖ్యపూరమగు బ్రహ్మజ్ఞాన మార్జించి త
జ్జని ధన్యంబొనరించి మించెను సుహృత్సంఘాత సంస్తుత్యయై.

క॥ ఆ పుణ్యదంపతులకు మ
హా పురుషులు పుట్టి రిర్వు రాత్మజు లింద్ర
శ్రీపతులు కశ్యపునకు సు
రూప యగు నదితికి నొదవు రూఢి మెఱయఁగన్.

తే॥ జగతి వేంకట సూర్యప్రసాద రాట్క
వీంద్రుఁడన జ్యేష్ఠసుతుండు మహిష్ఠయశుఁడు;
మఱి ప్రతాప సింహరాయ నిరుపమాభి
ధానమున నొప్పు రెండవ తనయుఁడంము.

క॥ వా రిర్వు రన్నదమ్ములు
శ్రీరాజ త్సుగుణ గణ విశిష్టులు శివభ
క్త్యారూఢులు పుణ్యాత్ము లు
దారులు విద్యావినయ విధాన నిధానుల్.

ఉ॥ అందుఁ బ్రతాపసింహకవి ఆంధ్రకవిత్వకళావిలాస శో
భం దనరారి ధర్మయుతభావము సత్యవచోనిబంధనం
బందముఁ గూర్ప నగ్రజునియందునఁ బ్రేమయు భక్తి వెల్లనా
నందమున న్గజరించు సుజనప్రకరంబు నుతింపనిచ్చలున్.

శా॥ సీతారామునిపేర నొక్క శతకశ్రేష్ఠంబు నిర్మించి సం
ప్రీతిన్ దుష్కలికాలవర్తన కృతిన్ సృష్టించి భూవిద్వాళిన్
ఖ్యాతింగాంచె, నిజాన్వవాయనుయశఃకాంతుల్ విడంబింప; వి
ద్యాతాత్పర్యగుణానుమోద ధిషణావ్యాలోల చేతస్కుఁడై.

ఉ॥ వారక వాని యగ్రజుఁడు భవ్యవిచిత్ర కవిత్వ తత్త్వ వి
స్తార సుధాసరిద్వర విశంకట తుంగ తరంగ డోలికా
స్వైర విహారణప్రియుఁడు, శాంతిదయాది సమస్త సద్గుణ
స్ఫార మణిప్రకాండ సుర శైలమనన్ గణనీయుఁడై మనున్.

శా॥ ప్రాసంబున్ యతియున్ గణంబు మరిదాభావింపనట్టుల్ నిరా
యాసప్రక్రియమై దమంతనవి యొయ్యంజేరి వెల్గొంద ధీ
వ్యాసంగస్థితి నాశులీల శతపద్యంబుల్ రచించుచున్ మరే
రీ సాటెన్నఁ బ్రసాదరాయకవి కుర్విన్ ధీరలోకంబునన్.

తే॥ శారదాంఘ్రి సరోరుహస్థగిత భర్మ
వలయ ఘంటా నినాద ప్రవాదయుక్తి
విశదపరచుఁ ద దాశుకవిత్వధాటి
వానితో సామ్యుఁ డెవఁ డాంధ్రవసుధయందు.

సీ॥ తత చతుర్విధ కవిత్వప్రౌఢిమ మెలర్చు
రహి భగవత్ స్తోత్రరాజ కృతియు
భాషాసతీమాళి భూషణ ప్రాయమై
పొలుపొందు కవిశిరోభూషణంబు
అనువాద పటుశక్తి నాడించు పోల్కిఁజె
లఁగు పుష్పబాణవిలాస మొకటి
జ్యౌతిష ముఖ్యశాస్త్రాంశములఁ గూడి
సవురొందు జ్యోతిష చంద్రికయును

సంస్కృతాంధ్ర భాషలయందు సాటిలేని
చాటు ధారాశుధారాను సంగతముగఁ
గావ్యములు వ్రాసి మివులఁ బ్రఖ్యాతిఁగాంచె,
ఘనుఁడు సూర్యప్రసాదరాట్కవివరుండు.

తే॥ అచ్చ తెనుఁగు బొనరఁ బూర్ణమగు నిఘంటు
వఱయ నొకఁడు గల్గమి నకారాదిసరణి
వసుధ శుద్ధాంధ్ర శబ్దార్ణవంబు పేర
సంఘటించి వెలింగె ప్రసాదరావు.

చ॥ సురుచిర ధీ విశేషమున సూరివరేణ్యసభాంతరంబులన్
దఱచు శతావధానము లదభ్రగతిం బొనరించి మించి య
వ్వరగుణుఁ డున్నతంబులగు పండిత సత్కవిరత్న ముఖ్యస
ద్బిరుదములన్ బహూకృతులఁ జెక్కగడించుచునుండె నెంతయున్.

తే॥ విజయనగర సత్కవి సభా పృథ్వియందు
ఆశుకవిచక్రవర్తి విఖ్యాతిఁగాంచి
బంగరవు గంటకడియంబు బహుమతిఁగొని
సంస్తుతివహించి మించెఁ బ్రసాదరావు.

ఆ॥ వె॥ ధరణి జనులమెప్పుఁ దగఁ గాంచి వెలుఁగొందు
నా ప్రసాదరాయు నాత్మపత్ని
కనకలక్ష్మినామకమున నంబిక పేర
సంతతం బెనంగు సద్గుణాఢ్య.

తే॥ ధనకనక వస్తువాహన ధాన్య ముఖ్య
బహువిధ మనోజ్ఞ భాగ్య సంభరితమగుచు
నొప్పు దుంపాన్వవాయ పయోధిఁ బుట్టె
వనజగేహినిఁబోలె తత్కనకలక్ష్మి.

సీ॥ పతిని దైవముఁబోలె భావించి పూజించు
నంతర్బహిశ్శుచి నావహిల్లు
గురుదైవముల పూజగురుతుమై నొనరించు
మఱి బంధులందుఁ బ్రేమంబు నింపుఁ

బొరుగిండ్లకెన్నఁడుఁ బరుగిడఁగాఁ బోదు
దుష్టకాంతల చెల్మి కిష్టపడదు
పుట్టిన యింటికి మెట్టిన యింటికి
మేటి యశస్సురా మెలఁగుచుండు

సత్యధర్మంబు లెదనిల్పి సందడించు
దీనులందు దయాబుద్ధిఁబూని వెలయు
మంచిచెడ్డ లెఱింగి సమ్మతిఁ జరించు
కమ్రి సద్గుణ లక్ష్మి ఆకనకలక్ష్మి.

మ॥ కవితాతత్త్వరసజ్ఞయై వెలయు నాకంజాతపత్రాక్షి శ్రీ
ధవుసాన్నిధ్యమునన్ తదీయ రచనాతాత్పర్య మెంచాత్మయై
కవితా లక్షణ లక్ష్యముల్ దెలిసి సత్కావ్యైకసందర్భన
ప్రవిధానార్జిత సాహితీయుతమతిన్ వర్తిల్లు నశ్రాంతమున్.

శా॥ స్ఫారోదార విలాసభాసురమతిన్ వాగర్థముల్వోలె సు
శ్రీ రమ్యప్రథితాంగియా కనకలక్ష్మీదేవియున్ తద్విభుం
డై రాజిల్లు ప్రసాదరాయఁడు జనాహ్లాదాను సంధానలీ
లారాజద్గుణయుక్తి వెల్గుదురు జాలన్ ధారుణీమండలిన్.

ఉ॥ తాతయుఁ దండ్రియున్ సుకవితారచనన్ ధరణీతలానఁ బ్ర
ఖ్యాతివహించి సర్వకవికాండముచే నుతులందినారు, త
ద్రీతిఁ బ్రసాదరాయకవిధీరుఁడు పండితుఁడై వధానియై
ఖ్యాతి గడించు టబ్బమె మహత్తర సత్ప్రతిభావిశేషతన్.

క॥ ఏతాదృగమల గుణవి
ఖ్యాతునకును భారతీ పదాంగద నినద
ద్యోతక నూతన మృదు కవి
తాతత్త్వజ్ఞునకు సకల ధర్మజ్ఞునకున్.

క॥ ఘన విజయనగర పండిత
జన దత్త విరాజమాన చామీకర కం
కణ సంస్థిత ఘంటాని
స్వన సంహృత కుకవిగర్వ సంరంభునకున్.

క॥ విలసిత సద్గుణ గణమణి
వలయాభరణాభివినుత పాతివ్రత్యో
జ్జ్వలభావ (నాంబికాఖ్యా) కనకలక్ష్మీ
లలనా లసమాన ముఖ జలజ దినమణికిన్.

క॥ శ్రీ మౌద్గలాన్వయాంబుధి
సోమునకు మనోజ్ఞగుప్త సోమకళా భ్యా
న్నామునకుఁ గుకవిజలభృ
ద్భీమునకుఁ బ్రసాదరాట్కవి లలామునకున్.

శా॥ ధీమత్సంస్తుత సాహితీమహిత సత్ప్రయా [illegible]
రామాధుర్య ధురీణ మంజుల వచః [illegible]
సామీచీన్య కవిత్వ తత్వ విలస త్సర్వోత్తమ [illegible]
త్సామర్థ్యంబు శతావధానచణ మేధాశక్తి [illegible].

మ॥ రవిచంద్రక్షితివితాన మా దివమునన్ రా[illegible]
త్కవిచూడాభరణంబు నా ఘనసమాఖ్యా[illegible]
రి వివేకస్థిర చిత్తదానగుణ సుశ్రీ [illegible]
త్సవముల్ గూరుచుగాత ! శంకరుఁడు [illegible].

[illegible]

సోమేటి సూరిలింగము పేరన్
తిలారు. (శ్రీకాకుళము జిల్లా).

నీలకంధరాష్టకమ్.

శ్లో— శుభప్రసిద్ధికారణం - కృపారసైః పూరణమ్,
భవాబ్ధిమగ్నతారణం - నమామి నీలకంధరమ్.

శ్లో— విధీంద్రముఖ్యదేవతా - శిరఃకిరీట రత్నభా
విరాజితాంఘ్రినీరజం - నమామి నీలకంధరమ్.

శ్లో— విశేషసౌఖ్యకారిణం - స్వభక్తచిత్తచారిణమ్,
ధరాభరాపహారిణం - నమామి నీలకంధరమ్.

శ్లో— నిరస్తదుఃఖ నారకం - శ్రితార్తలోక తారకమ్,
కుమార్గచార మారకం - నమామి నీలకంధరమ్.

శ్లో— ఫణీంద్రచారు భూషణం - సుధావిలాస భాషణమ్,
సమస్తపాప శోషణం - నమామి నీలకంధరమ్.

శ్లో— అనంతసౌఖ్య నీతకం - విధూతసర్వ ఘాతకమ్,
అనాదిమధ్య జాతకం - నమామి నీలకంధరమ్.

శ్లో— పవిత్రయుక్తి వాచకం - విభాసిఫాల పాచకమ్,
సమానురక్త మోచకం - నమామి నీలకంధరమ్.

శ్లో— మనోజ్ఞదివ్య సుందరం - సువేష్టశైల కందరమ్,
సుధీసముద్ర మంధరం - నమామి నీలకంధరమ్.

శ్లో— సూర్యప్రసాదరాయేణ శ్లోకాష్టక మిదం కృతమ్,
శ్రీ నీలకంధరస్తోత్ర నామకం భక్తిధామకమ్.

శ తా వ ధా ని :

మహాముగులి వేంకట సూర్య ప్రసాదరావుచే

రచింపఁబడిన

గ్రంథములు

1. శ్రీమతి నాగలింగ శతకము . 100 సీసపద్యములు,
2. కేశవ శతకము,
3. దాశరథిశతకము 100 కందపద్యములు.
4. నీతిమంజరి (ముద్రితము)
5. సూర్య సప్త సప్తతిమాల. (ముద్రితము)
6. శంకరశతకము. (ముద్రితము)
7. భగవత్ స్తోత్రరాజము - మకుటేతర కవిత్వ విలసితము.
8. పుష్పబాణవిలాసము . ఆంధ్రీకరణము. (శృంగారము)
9. ముకుందమాల - ఆంధ్రీకరణము. (భక్తిరసము)
10. కవిహృదయ సర్వస్వము - ఆంధ్రీకరణము. (300 నీతిపద్యములు
11. శ్రీరామాయణము - రత్నమాల.
12. కిరసంకేతము - ప్రకాశ్యసర్వంగార పద్యకావ్యము.
13. శీలాక్షారామము - నానాపద్యసంపుటి.
14. అవధానమంజరి
15. ఉషాపరిణయము - అచ్చతెనుఁగు ప్రబంధము.
16. కవికర్ణభూషణము - ఆంధ్రప్రాకృత ప్రబంధము.
17. చిత్రప్రబోధము - అద్వైతమతసంప్రదాయము. (ముద్రితము)
18 జ్యోతిషబోధిని - రెండుప్రకరణముల పద్యకావ్యము.
19. వైద్యసార సంగ్రహము . పద్యకావ్యము.
20 రసగుచ్ఛము - ఖండకావ్యము.
2 భద్రాంధ్రభాగవతము - అచ్చతెనుఁగు నిఘంటువు.
2 గీతాకృతి . భగవద్గీతాభావము.